



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 60 | వెల : 4 | బుధవారం 12 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# వేసవికి ముందే భానుడి భగభగలు

## పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి11:** వేసవి ప్రారం భానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉద యం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగ ˇమం టున్నాడు. మధ్యాహ్నం సమ యాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోద వుతు న్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరి ంత పెరుగుతుందని వాతావరణ శాఖ అధి కారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాం తాల్లో రాబో యే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్ర తలు నమోదవుతాయని చెప్పారు. నగర ంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సి యస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణో గ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతా వరణ శాఖ (ఐఎండీ -హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరా బాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పిం ది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవ కాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచి ంచారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణో గతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగర ంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో

# వేగం పెంచాలి

**పనుల్లో పారదర్శకత పాటించండి..ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు**

**అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్**




**అమరావతి,ఫిబ్రవరి11:** ప్రభు త్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళు ఎక్కడి కక్కడ క్లియర్ కాకుండా ఆగిపో తున్నా యనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసు కోవాలని సీఎం చంద్రబాబు సూచిం చారు. ఆలస్యా నికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొల గించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితి లోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖ ల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుం టున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు.

### రామరాజ్యం పేరా అరాచకాలు

# సాగిస్తే ఊరుకోం

**ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం**



**హైదరాబాద్,ఫిబ్రవరి11:** దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచ కాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

## అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,ఫిబ్రవరి11:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగు ణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లభ్దిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాల యంలో మైనింగ్ అధికారులతో సమావేశ మయ్యా రు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లా ల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందు బాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతిక ంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆ÷ూఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ÷ూష్ట్రంలోని



ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబం ధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేం దర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### రాహుల్ వరంగల్

# పర్యటన రద్దు



**హైదరాబాద్,ఫిబ్రవరి11:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం.

### పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11:** బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తు న్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవా రం ప్రకటించారు.ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషు తోపాటు అస్సామీ, బెంగాలీ, గుజ రాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృ తం లను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందు



బాటులోకి వచ్చినందున అదనంగా 16 భాష లను ఏకకాలంలో అనువాదాలను అంది ంచ డానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ÷ూగా, 'భారత పార్ల మెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధా రంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసి ంచారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకు న్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లిం పుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తా రు?' అని మారన్ వాదించారు.

### మూడురెట్లు పెరిగిన శిలాజేతర

# ఇంధన వినియోగం

**ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి11:** శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచి ందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్స వాలు 202 5ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు.

### సిఎం రేవంత్‌తో మందకృష్ణ తదితరుల భేటీ

## ఎస్సీవర్గీకరణ నివేదకలో లోపాలున్నట్లు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి11:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహ రించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం.

# తెలంగాణకు ఆంధ్రా కోళ్ల నిషేధం

## కోళ్ల రావాణా జరక్కుండా చర్యలు

**బర్డ్‌ఫ్లూతో సరిహద్దుల్లో తనిఖీలు**



**సూర్యాపేట,ఫిబ్రవరి11:** ఎపిలో బర్డ్‌ఫ్లూ కారణంగా ఆంధ్రా నుంచి తెలం గాణకు బాయిలర్ కోళ్లను తరలించకుండా ప్రభు త్వం చర్యలు తీసుకుంది. ఆంధ్రా-తెలం గాణ సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్‌లోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకడంతో ఆంధ్రా నుంచి తెలంగాణకు బాయిలర్ కోళ్లను తరలి ంచకుండా పోలీసులు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 6 వ తేదీన ఆదేశాలు జారీ చేయడ ంతో రోజుకు ఇద్దరు నుంచి ముగ్గురు చొప్పు న వెటర్నరీ సంబంధిత అధికారులు సరిహద్దు తనిఖీ విధుల్లో ఉన్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభించిన సంగతి తెలిసిందే. గోదావరి జిల్లాల్లో వైరస్‌తో లక్షల కోళ్లు చనిపోతు న్నా యి. మరీ ముఖ్యంగా.. తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. దీంతో.. రెడ్ జోన్, సర్వేలెన్స్ జోన్‌లు ఏర్పాటు చేశారు. పెరవలి మండలం కానూ రు గ్రామ పౌల్ట్రీల్లో సేకరించిన శాంపి ల్స్‌కు బర్డ్ ఫ్లూ పాజిటివ్?గా నిర్ధారణ అయింది. ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినడం తగ్గిం చాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరి ంచింది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణు కు, ఉంగుటూరు పరిసర ప్రాం తాల్లో లక్ష లాది కోళ్ళు మృత్యువాత పడ్డాయి.

ఒక్కో పౌల్ట్రీ ఫాంలో రోజుకు 10 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు సమా చారం. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ను ఇప్పటికే పూడ్చి పెట్టడం, కాల్చేయడం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం వైరస్ సోకిన కో ళ్లు, కోడిగుడ్లను కాల్చి వేసినట్లు పౌల్ట్రీ యజ మానులు తెలిపారు. గడచిన ఐదారు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లను ఏయే ప్రాం తాలకు వాహ నాల ద్వారా రవాణా చేశారో ఆరా తీయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

**ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు**

**32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,ఫిబ్రవరి11:** రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దు తామ ని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరా బాద్ లో ఊప ందుకు ంటున్నా య న్నా రు.హె చ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ స్టాఫ్ట్ వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పా ల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అంది స్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదోన్నతి పాటు బాధ్యతను కూడా పెరుగుతాయి



## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**వరంగల్ న్యూస్ :**
పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ సిపి పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏ. ఎస్. ఐగా విధులు ఎస్. ఐలు పదోన్నతి పొందిన సంపత్, యాదగిరి, విజయ్ కుమార్ లు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ మార్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగు చ్చాలను అందజేశారు. ఈ సంద ర్భంగా పదోన్నతి పొందిన పోలీస్ అధికా రులతో మాట్లాడుతూ వీలైంత వరకు ప్రజలకు న్యాయం అందించేందుకు కృషి చేయాలని, పోలీస్ శాఖ కీర్తి కలిగించే రీతివ్యహరించవద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు జనగామకు అన్ని అర్హతలు ఉన్నాయి

## గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు నవోదయ విద్యాలయం ఎంతో అవసరంకేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ మరియు కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ గారిని కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**ఢిల్లీ న్యూస్ :**
ఢిల్లీలో నేడు కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్ మరియు కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే గార్లతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. జనగామ జిల్లాలో అత్యధికంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారని, ఈ ప్రాంతం తక్కువ అక్షరాస్యత రేటును కలిగి ఉందని తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేస్తే ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాన్ని కెటించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయంఏర్పాటుజరిగితే విద్యార్థులు ఇక్కడకు చేరుకోవడానికి మెరుగైన రవాణా సౌకర్యం ఉందని, ఇటు నేషనల్ హైవేతో పాటు రైల్ మార్గం కూడా అందుబాటులో ఉన్నట్లుగా ఎంపీ తెలియజేసారు. ఎంపీ అభ్యర్థన పట్ల కేంద్ర పాఠశాల విద్య శాఖ సెక్రటరీ సంజయ్ కుమార్, కేంద్ర నవోదయ విద్యాలయ సమితి కమీషనర్ ప్రాచీపాండే సానుకూలంగా స్పదించినట్లు ఎంపీ తెలిపారు.

# న్యాయం కోసం ప్రశ్నిస్తే అక్రమ కేసుల?

**11 ఫిబ్రవరిబిన్యూస్ నైన్ గోదావరిఖని రిపోర్టర్**
01-12-2024 రోజున ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన దివ్య అనే వివాహితను అదనపు కట్నం కొరకు చిత్రహింసలు చేసి భర్త చంపితే న్యాయం చేయాలంటూ మున్సిపల్ కాంప్లెక్స్ ఎదురుగా రోడ్డు పై వారి కుటుంబం సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాముతాబాద్ కిరణ్ , దబ్బేట సప్న, హేమవతి, వనపాకల విజయ్ బైఠాయించి న్యాయం చేయాలి అంటూ పోలీస్ వారితో మాట్లాడితే వారి కుటుంబ సభ్యుల పైన మరియు బిఆర్ఎస్ నాయకుల పైన అక్రమ కేసులు వేయడం జరిగింది అని ఇది ముమ్మాటికి రాజకీయ కక్ష పూరితమే అన్నట్టుగా తెలుస్తుంది. ఈ అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టలేరని కచ్చితంగా దీనిపైన



చట్టబద్ధమైన న్యాయ పోరాటం చేస్తామని నాముతాబాద్ కిరణ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదును గెలిపించండి

## తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

**విస్సన్నపేట: న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని శ్రీ వాహినీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల సమావేశములో ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రథమ ప్రాధాన్యత ఓటు మన కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి వచ్చిన ఒకటవ క్రమ సంఖ్య పై వేసి అఖండ మెజారితో గెలిపించాలని గౌరవ శాసన సభ్యులు కొలికపూడి.శ్రీనివాసరావు కోరడం జరిగినది. భవితకు బంగారు భవిష్యత్తు రావాలి అంటే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించటము వల్లనే న్యాయం



జరుగుతుందని ఆయన అన్నారు,ఈ సమావేశములో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్,నియోజకవర్గ పరిశీలకులు చిట్టా బత్తిన శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పరిశీలకులు డేగల



ప్రభాకర్ మరియు వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానసిక విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి- గురజాల ఆర్డీవో మురళీకృష్ణ



## మానసిక విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి- గురజాల ఆర్డీవో మురళీకృష్ణ

**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి మండలంలోని మానసిక విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. మంగళవారం కారంపూడి లోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల శిక్షణ సంస్థను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. మానసిక విద్యార్థులకు చదువు, క్రీడలు నిర్వహించి వారికి మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వికలాంగుల పింఛన్ ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, మండల విద్యాశాఖ అధికారి రవి కుమార్, వీఆర్వో దేవదాసు, ఏ డి ఈ సువార్త, ప్రిన్సిపాల్ పిచ్చయ్య పాల్గొన్నారు.

# కన్న కొడుకు పై భార్య పై హత్యాయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్


## గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి

**11బిఫిబ్రవరి న్యూస్ 9 పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్**
గోదావరిఖని పట్టణం యందు గంగానగర్ నివాసి అయిన మడిపల్లి ఉదయ్ సన్నాఫ్ కొమురయ్య 30 సంవత్సరాలు సింగరేణి ఉద్యోగి 2022 సంవత్సరంలో అనూష అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది . వీరిద్దరూ 8 నెలల పాటు వీరి ఫ్యామిలీ జీవితాన్ని కొనసాగించిన తర్వాత మనసు పడదలొచ్చి అనూష వాళ్ళ తల్లిగారిలైన జీఎం కాలనీకి వెళ్ళినది వీరికి ఒక బాబు 18 నెలలు. వేధింపులు భరించలేక అనూష గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 498 కేసు పెట్టడంతో ఉదయ్ కుమార్ ను ఫోటో పంపడం జరిగింది. అట్టి భార్యాభర్తల మధ్య కేసు నడుస్తున్న క్రమంలో తేదీ 9 2 2025 రోజున సాయంత్రం ఉదయ్ తన బైక్ తీసుకొని జిఎం కాలనీలోని తన భార్య తల్లిగారిల్లు ఇంటికి వెళ్ళి తన భార్య పైన 18 నెలల తన కొడుకు పైన బైకుతో గుద్ది హత్యాయత్నం ప్రయత్నం చేసినాడు చుట్టుపక్కల వాళ్ళు అడ్డుకోవడంతో తప్పించుకొని పారిపోయినాడు. అనూష ఇచ్చిన దరఖాస్తు




మేరకు ఉదయ పై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారించి ఈరోజు తేదీ 11/2/2025 రోజున 11:30 గంటలకు అరెస్టు చేయడం జరిగింది అతడి దగ్గర నుంచి ఒక కారు బైకును సీజ్ చేయడం జరిగింది....

# పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంచార్జి ప్రాజెక్టు డైరెక్టర్ గా కె.హీరాలాల్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఇంఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ గా కె.హీరాలాల్ బాధ్యతలు స్వీకరించటం జరిగింది. గతంలో పనిచేసిన డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బాలునాయక్ పలు ఆర్థికపరమైన అంశాలపై ఆరోపణలు రావడంతో కలెక్టర్ తొలగించారు

# కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి ఆలయంలో కల్యాణ మహెూత్సవం సందర్భంగా గ్రామ నాయకుల సహాయంతో ఆలయంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపమును ప్రారంభించి, అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న నియో జకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దాచేపల్లి కుక్కల దాడిలో జింక పిల్ల మృతి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు దాచేపల్లి మండలం తంగెడ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం కుక్కల దాడిలో జింక పిల్ల మృతి చెందింది. తంగెడ అటవీ ప్రాంతం నుంచి జింక పిల్ల గ్రామంలోనికి వచ్చింది. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున గ్రామంలోని కుక్కలు జింక పిల్లపై దాడి చేయడంతో మృతి చెందింది. ఈ మేరకు గ్రామస్థులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

# దేశంలో రవాణా వ్యవస్థ రూపురేఖలు మార్చనున్న పీఎం గతి శక్తి యోజన

### బిజెపి పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పీఎం గతి శక్తి యోజన పథకం ద్వారా దేశంలో రోడ్డు,రైలు, వాయు,జల రవాణా వ్యవస్థల రూపు రేఖలు మారనున్నాయి అని బిజెపి పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్ యాదవ్ తెలిపారు.భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో శరవేగంగా దూసుకెళ్తుంది అని సరైన ప్రణాళికలను అమలు చేయడం కోసం "పీఎం గతి శక్తి"తో "జాతీయ మాస్టర్ ప్లాన్" అమలు కోసం 1600 డేటా లేయర్లు ఏర్పాటు చేయడం జరిగినది.గతి శక్తి ప్లాట్ ఫారమ్ భారీ మౌలిక సదుపాయాలకు ఆధారమైనది తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పిడుగురాళ్ల రూరల్ మండల అధ్యక్షుడు వెంకయ్య, రామారావు,వీరాంజనేయులు,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


# విస్సన్నపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను తనిఖీచేసిన ఆర్డీవో కే.మాధురి





**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలంలోఆర్డీవో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లు నెంబర్ 64,65,66 లను తనిఖీ చేసిన ఆర్డీవో కే.మాధురి మరియు తహసిల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు చదువు ఎలా చెప్తున్నారు అని అడుగి తెలుసుకున్నారు,ఎల్ఈడి స్క్రీన్ ద్వారా నిన్న ఏం పాఠం చెప్పారని విద్యార్థినీ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు మీ పాఠశాలలో భోజనం ఎలా ఉంటుంది అని విద్యార్థులని అడిగిన ఆర్డీవో వీటితోపాటు,టాయిలెట్స్ వివరాలు తెలుసుకున్నారు,అనంతరం మధ్యాహ్నము పిల్లలతో కలసి భోజనం చేయటం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆర్ఐలు,వీఆర్వోలు పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణాపురం గురుకుల పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, ఫైర్ స్టేషన్ అధికారులు , ఏజీ కేఎం కళాశాల ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ మరియు పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పట్టభద్రులు మరియు గ్రాడ్యుయేట్స్ అందరూ మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి బలపరిచిన అలపాటి రాజా కి ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండిగత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేయాలన్నారుకూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తుందన్న శాసన సభ్యులు కన్నా ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత ఇల్లు లేని వారు కిరాయికి ఏ ఇంట్లో ఉంటారు.

### పూరి గుడిసె,మట్టితో నిర్మించిన (మిద్దె )ఇల్లు....! ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇయ్యాలి.




**మిర్యాలగూడ 11 ఫిబ్రవరి,( న్యూస్ 9 )**
తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా కొన్ని ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేని వారు ఎంతోమంది జీవనం సాగిస్తున్నారు.సొంత ఇల్లు లేని వారు కిరాయి ఇళ్లల్లో ఎక్కువగా కాంక్రీట్ తో నిర్మించిన డాబాలు లేదా రేకులతో నిర్మించిన ఇంట్లో వారి వారి ఆర్థిక సామర్థ్యాలకి అనుగుణంగా కిరాయికి ఉంటారు,అయితే ఎన్నికల్లో భాగంగా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఇద్దరమ్మ ఇండ్ల పథకం కూడా ప్రవేశ పెట్టడం జరిగింది.దానిలో భాగంగా ఇండ్లు లేని పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లకి ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకోగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక లిస్ట్ 1,2,3, లుగా విభజించి ఇండ్లను అర్హులకు కేటాయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.కానీ సిమెంటుతో నిర్మించిన ఇండ్లలో కిరాయి ఉండే వారిని సొంత ఇంటిలో ఉన్నట్లుగా జాబితా 3 లిస్టులో చేర్చి వారిని అనర్హులుగా గుర్తించడం ఇది ఖచ్చితంగా పేదవారికి ఇండ్లు ఇయ్యాలనే ఉద్దేశం ప్రస్తుత ప్రభుత్వానికి లేదని అర్థమవుతుందని గ్రామాలలోని పలువురు ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది.ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇండ్లు లేకుండా ఉన్నవారిని గుర్తించి ప్రతి ఒక్కరికి మొదటి దశలో ఇండ్లు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.ఆ దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాలకుల దృష్టికి తీసుకెళ్లి ఆ విధంగా నిర్ణయాలు తీసుకొని అమలుపరిచేందుకు కృషి ప్రజలెలియజేస్తున్నారు.

# కుంగ్ ఫు లో వెలిజర్ల న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 11**
ఆదివారం హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన 4వ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాట అండ్ కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ 2025 లో ' వెలిజర్ల కు చెందిన న్యూపవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెడల్స్, సర్టిఫికెట్స్, ట్రోఫీ గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సిన యాక్టర్స్ భానుచందర్, గౌతమ్ నంద పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందచేసిన అభినందించారు. ఈ సందర్భంగా న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ శివరామకృష్ణ లను ,శాలువ తో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజం లో చిన్నపిల్లలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని కుంగ్ ఫు, కరాటే లతో ఆత్మరక్షణ తో పాటు శరీరం దృడంగా ఉంటుందని దీని ద్వారా మేధస్సు శక్తివంతం అవుతుందని తెలిపారు. ప్రతిఒక్కరు కుంగ్ ఫు, కరాటే నేర్చుకోవాలని అన్నారు.ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన ఆదిత్య, హర్షత్,అర్జున్, శివ ప్రసాద్, విద్యార్థలకు వెలిజర్ల హై స్కూల్ లో ప్రిన్సిపాల్ సుకెందర్ రెడ్డి,రవీందర్ గౌడ్, గోపాల్ చేతుల మీదగా సర్టిఫికెట్ మెడల్స్ విద్యార్థులకి అందచేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేశారు.



# ఉపాధ్యాయులు విద్యార్థినిలకు జ్ఞానం పెంచే విధంగా కృషి చేయాలని

### సెయింట్ జోన్స్ చైర్మన్ బిషప్ భాగ్యయ్య

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానం పెంచే విధంగా కృషి చేయాలని సెయింట్ జాన్స్ చైర్మన్ చిన్నా బత్తిన భాగయ్య అన్నారు. సోమవారం కారంపూడి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. 1983లో ప్రారంభించిన పాఠశాల 40 సంవత్సరాలుగా కొనసాగుతుందని అన్నారు. గత ఏడాది ఇంటర్మీడియట్ కళాశాలను కూడా ఏర్పాటు చేయటం జరిగిందని పాఠశాలలో ఉత్తీర్ణత శాతం కూడా పెరిగిందని ఆయన అన్నారు. గత పరిస్థితులను పోల్చుకుంటే నేడు భిన్నంగా ఉన్నాయని ఆయన తెలిపారు. గతంలో బిషప్ బాలి సెయింట్ జాన్స్ లోనూ సెయింట్ జాన్స్ పాఠశాలలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. తక్కువమంది విద్యార్థులతో ఉన్న పాఠశాల నేడు 1000 మంది విద్యార్థులతో కొనసాగుతుందని తెలిపారు. 2016 నుండి పాఠశాలతో తమకు సంబంధాలు ఉన్నాయని ఈ సందర్భంగా బిషప్ అన్న బత్తిన భాగయ్య గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతోపాటు క్రీడలలో కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని జిల్లా రాష్ట్రస్థాయికి ఎదిగిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. నృత్యాలు పలువురికి ఆకర్షణీయంగా మారాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, కరస్పాండెంట్ ప ఫాదర్ మర్రి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ బీనోమ, తుళ్లూరు సిస్టర్ మేరీ కుట్టి, చిలకలూరిపేట ఫాదర్ మరియదాసు, రెంటచింతల ఫాదర్ మర్రి రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 109 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### (మండల బిజెపి శ్రేణులు)



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
విస్సన్నపేట మండలంలో ఈ రోజు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మేడా కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు,భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త.పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25న ఉత్తర ప్రదేశ్ లోని మధుర దగ్గర 'నగ్ల చంద్రభాన్' అనే గ్రామంలో జన్మించారు.1937లో మొదటి కొద్దిమంది స్వయంసేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారనీ అలాంటి మహనీయుడు శివైక్యమైన ఫిబ్రవరి 11 వ తేదీని పురస్కరించుకొని వర్ధంతి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు గంగిశెట్టి మధు ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 11:00 గంటలకు డాక్టర్ గోళ్ళమూడి వీరభద్రరావు గారి ఇంటి వద్ద నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా ధీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈ కార్యక్రమములో విస్సన్నపేట మండలంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మేడా కమలాకర్,మండల నాయకులు అబ్బినేని చంద్రశేఖర్,రాష్ట్ర నాయకులు

## 'జగన్ సభ్యత్వం రద్దు'పై రఘురామ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు!

**అమరావతి :** మాట్లాడటానికి సమాయం ఇస్తేనే కదా తాము అసెంబ్లీకి వెళ్లేది, సాధారణ ఎమ్మెల్యేలాగానే తనకూ సమయం కేటాయిస్తే ఎలా అని ప్రశ్నించారు.పులివెందుల ఎమ్మెల్యేగా వైఎస్ జగన్ వరు సగా 60 రోజులు అసెంబ్లీకి డుమ్మా కొడితే.. అతని శాసనసభ సభ్యత్వం దానంతట అదే రద్దవుతుందని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు చెబుతున్న సంగతి తెలిసిందే. ఆ 60 రోజులు ఎప్పటికి పూర్తవుతాయనే సంగతి కాసేపు పక్కన పెడితే.. మరోసారి ఆయన షాకింగ్ వ్యాఖ్యలు చేశారు .అ వును... ఇటీవల మీడియా సమావేశం పెట్టిన వైఎస్ జగన్.. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి గైర్హాజరవ్వడంపై స్పంది ంచిన సం గతి తెలిసిందే. అసెంబ్లీ సమావేశాలను తాము బహి ష్కరించలేదని అన్నారు. మాట్లాడటానికి సమాయం ఇస్తేనే కదా తాము అసెంబ్లీకి వెళ్లేది, సాధారణ ఎమ్మెల్యేలాగానే తన కూ సమయం కేటాయిస్తే ఎలా అని ప్రశ్నించారు.ప్రతిపక్ష హెూ దా ఇస్తే చంద్రబాబుకు ఇచ్చినంత సమయం తనకూ ఇవ్వాల్సి ఉంటుందని.. అందుకే హెూదా ఇవ్వడం లేదని జగన్ తెలిపారు. ఈ విషయంపై తాము ఇప్పటికే కోర్టుకు వెళ్లామని.. అయితే ఏపీ అసెంబ్లీ



స్పీకర్ కోర్టుకు ఎందుకనో స్పందించడం లేదని అన్నారు. ఈ సమయంలో తాజాగా మరోసారి ట్రిపుల్ ఆర్ స్పందించారు.స్పీకర్ అయ్యన్న పాత్రుడుతో కలిసి లోక్ సభ స్పీకర్ ఓ బిర్లాను ఢిల్లీలో కలిసిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో చంద్రబాబుకు ఇచ్చిన సమయం ఇవ్వాలని వైసీపీ నేతలు కోరడం వింతగా ఉందంటూ ఎద్దేవా చేశారు. ఏపీ అసెంబ్లీలో 10 శాతం (కనీసం 18 మంది ఎమ్మెల్యేలు) ఉంటేనే ప్రతిపక్ష హెూదా దక్కుతుందని మరోసారి తేల్చి చెప్పారు.ఇక.. వరుసగా 60 రోజుల పాటు అనుమతి లేకుండా ఎమ్మెల్యే అసెంబ్లీకి డుమ్మా కొడితే అతడి సభ్యత్వం రద్దవుతుందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 190/4లో స్పష్టంగా రాసుందని రఘురామ తెలిపారు. రాజ్యాంగాన్ని అమలుచేస్తూ, చట్టం ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పై ఉందని అన్నారు.అయితే... వైఎస్ జగన్ తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరూ ఈ మేరకు అనుమతి కోర్లేదని అన్నారు. 60 రోజులు దాటిన తర్వాత కూడా సెలవులు కావాల్సి వస్తే సెలవు పొడిగింపు కోరుతూ మరో లేఖ ఇవ్వాలని అన్నారు. అయితే.. ఇప్పటివరకూ జగన్ ఒక్క లీవ్ లెటర్ కూడా ఇవ్వలేదని రఘురామ తెలిపారు.దీంతో... ఆ 60 రోజులు అనుమతి లేని సెలవు విషయంపై రఘురామ కృష్ణంరాజు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు.. ఒక వేళ ఆ 11 మంది సభ్యత్వం రద్దు అయితే ఉప ఎన్నికలకు వెళ్లే పరిస్థితిపైనా చర్చ మొదలైందని అంటున్నారు. ఏది ఏమైనా... వైసీపీకి ప్రతిపక్ష హెూదా అనేది మాత్రం ముగిసిన అధ్యాయమే అనే విషయం ట్రిపుల్ ఆర్ వినిపిస్తున్నాయి.

## వెయిట్ లిఫ్టర్ నీలం రాజును సన్మానించిన ఎమ్మెల్యే జులకంటి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఉత్తరాఖండ్లో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో భాగంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మాచర్ల హనుమాన్ వ్యాయామశాల స్టూడెంట్ కోమెరా నీలం రాజు, ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా వెయిట్ లిఫ్టర్ నీలం రాజు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శివకేశవ యాదవ్, ను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో పల్నాడు ప్రాంత క్రీడాకారులకు అండగా ఉంటామని అన్నారు. మరిన్ని మెడల్స్ సాధించి మన పల్నాడు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత జూలకంటి అక్కిరెడ్డి, పులుసు రఘునాథరెడ్డి, హనుమాన్ జిమ్ కోచ్ ఆది విష్ణు యాదవ్, కోమెరా శ్రీనివాసరావు, అనంత రాములు, వెయిట్ లిఫ్టర్ మంజుల అశోక్, మల్లికార్జునరావు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రామరాజ్యం ఆర్మీమ్యాటర్ చాలానే !



**హైదరాబాద్:**తెలంగాణా రాష్ట్రం లోని ప్రసిద్ధ దేవాలయం చిలుకూరు బాలాజీకి చెందిన బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడిపై ఈ నెల 7వ తేదీన ఒక దాడి జరిగింది. దాంతో ఆధ్యాత్మిక ప్రపంచంతో పాటు అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అసలు ఎందుకు జరిగింది ఏమి జరిగింది అన్నది ఆరా తీశారు.ఇక జరిగిన దాడికి సంబంధించి మొదట్లో కొందరికి తాజాగా మరో ఐదుగురిని సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడికి కారణమైన ప్రధాన నిందితుడు కొవ్వూరి వీర రాఘవ రెడ్డిని ముందుగానే అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. దీంతో రామరాజ్యం ఆర్మీ అన్నది ఒక్కసారిగా బయటకు వచ్చింది. అసలు ఎవరీ రాఘవరెడ్డి, ఏమా రామరాజ్యం ఆర్మీ అంటే చాలానే మ్యాటర్ ఉంది మరి.ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తి వీర రాఘవరెడ్డి. ఆయన హైదరాబాద్‌లోని మణికొండలో నివాసముంటున్నాడు రాజేంద్రనగర్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం వీర రాఘవ రెడ్డి ఫేస్‌బుక్‌తో సహా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో 2022లో రామరాజ్యం అనే దానిని ప్రారంభించాడు. అలాగే యూట్యూబ్ ఛానెల్‌ని నిర్వహిస్తున్నాడు.ఈయన భగవద్గీత శ్లోకాలను ఇందులో పోస్ట్ చేస్తూ ఉంటాడు. హిందూ ధర్మాన్ని రక్షించడానికి రామరాజ్యం సైన్యంలో చేరడానికి ప్రజలను ప్రేరేపిస్తూ ఉంటాడు. ఇక చూస్తే 2024 సెప్టెంబర్ 1న, అలగే డిసెంబర్ 31, 2024 మధ్య రిజిస్టర్ చేసుకున్న వ్యక్తులను రూ. 20,000 జీతంతో రామరాజ్యం ఆర్మీలో రిక్రూట్ చేయనున్నట్లు ఆయన ప్రకటించాడని డిసిపి చెప్పారు.ఇంతకీ రామరాజ్యం ఆర్మీ మీద కేసు ఏమిటి అంటే అనేక కీలక అంశాలు వెలుగు చూశాయి. కోసలేంద్ర ట్రస్ట్ పేరుతో రామరాజ్యం ఆర్మీ ఏర్పాటును వీర రాఘవరెడ్డి చేసారు. రామరాజ్యం ఆర్మీ ఏర్పాటు పేరుతో మొదటి స్లాట్ లో 5000 మందిని రిక్రూట్ చేసుకోవాలని ప్లాన్ వీరిది. రామరాజ్యం ఆర్మీకి 1,20,599 రూపాయల డొనేషన్లు వచ్చాయి.అలా రెండు తెలుగు రాష్ట్రాల నుండి రామరాజు ఆర్మీకి డొనేషన్లు వసూలు చేస్తున్నారు. ఇక 20 నుండి 50 సంవత్సరాల లోపు వారిని మాత్రమే రామరాజ్యం ఆర్మీలో మెంబర్ షిప్ ఇస్తారట. ఐదు కిలోమీటర్ల నడవగల శక్తి ఉన్నవారికి మాత్రమే ఆర్మీలో చేరేందుకు అర్హతగా ఉంది. అంతే కాదు ప్రతి నెల 20 వేల రూపాయల జీతంతో పాటు వసతి సదుపాయం కల్పిస్తామని హామీ కూడా ఉంది. ఈ విధంగా ప్రకటిస్తూ గత ఏడాది సెప్టెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు భారీగానే రామరాజ్యం ఆర్మీ రిజిస్ట్రేషన్లు చేయించింది.ఒక్కో రిజిస్ట్రేషన్ కు 350 రూపాయలు రుసుము వసూలు చేశారు. ఇవన్నీ పక్కన పెడితే సి ఆర్ పి సి 340 ను న్యాయ వ్యవస్థ లోని కొందరు నిర్లక్ష్యం చేశారని రామరాజ్యం ఆర్మీ వాదిస్తోంది. అంతే కాదు దీని ద్వారా ఆలయాలకు చెందిన లక్షల ఎకరాల భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆరోపిస్తోంది. న్యాయవ్యవస్థ కేవలం క్రిమినల్స్ కే తప్ప సామాన్యులకు కాదు అన్నది రామరాజ్యం ఆర్మీ ఇంకో వాదన.ఒక విధంగా చూస్తే ఇదేదో పరాకాష్టగా ఉంది. వ్యవహారం ముదిరి ఆఖరుకు ఒక ఆలయ అర్చకుడి మీద దాడిగా పరిణమించింది. ఈ సంఘటన మీద చాలా రకాలైన విశ్లేషణలు వస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో మతపరమైన రెచ్చగొట్టుడు ధోరణి ప్రబలింది అని దానిని చూసి ప్రేరేపితులైన వారు చివరికి ఉన్మాదులుగా మారుతున్నారని అంటున్నారు.ఈ చట్టాలతో కట్టుబాట్లతో రాజ్యాంగంతో సంబంధం లేదని భావిస్తూ తామేదో లోకం నుంచి ఏదో యుగం నుంచి వచ్చిన వారిగా భ్రమిస్తూ సాగిస్తున్నా ఈ విన్యాసాలు నిజంగా పరాకాష్టగా చూస్తున్నారు. అయితే ఆరెస్సెస్ తెలంగాణా శాఖ ఈ ఘటనను ఖండించింది.

## హరిభూషణ్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీవర్ధన్ రెడ్డి,బండారు రమేష్,అందే బాబయ్య.



**(షాద్ నగర్ న్యూస్ 9 )**
ఇటీవల శాస్త హై స్కూల్ దుర్ఘటణలో నీరజ్ పరమదించిన విషయం తెలిసిందే.గత వారం నుండి బిజెపి పట్టణాధ్యక్షులు కొరమోని హరిభూషణ్ కుటుంబానికి బిజెపి మద్దత్తగా ఉంది. అదేవిదంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారు రమేష్ గారు,అందే బాబయ్య గార్లు భూషణ్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం నింపారు. వారితో పాటు శేరి విష్ణువర్ధన్ రెడ్డి,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,జె నర్సింహా శ్రీనివాస్ చారి మల్చలం రాము,రఘు గౌడ్,నర్సింహా,శ్యామ్ సుందర్ అడ్వకేట్,గట్టొజు విజయ్ కుమార్,శివ కుమార్ విజయ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కేసుకు సంబందించిన పురోగతిని చర్చించారు. నీరజ్ విషయంలో శాస్త్ర స్కూల్ యాజమాన్యం వహించిన నిర్లక్ష్య వైఖరి పై పోలీసులు దర్యాప్తు చేపట్టాలని శ్రీవర్ధన్ రెడ్డి స్థానిక గార్లతో ఫోన్ లో మాట్లాడారు.వారు కూడా భూషణ్ కుటుంబానికి న్యాయం చేస్తామని స్పంచించారు.చిన్న వయసులో నీరజ్ కు ఇలా జరగడం భూషణ్ కుటుంబానికి తీరని లోటు అని,వారి కుటుంబానికి బిజెపి ఎప్పుడూ అండగా ఉంటుందని విశ్వసం ఇచ్చారు...

## నాడు వలంటీర్లు.. నేడు కలెక్టర్లు.. కష్టమే.. !

**అమరావతి :** గత ఎన్నికల్లో వైసీపీకి చేటు చేసింది. అయితే.. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా.. నాయకులు, ప్రజలతో మమేకమయ్యే పరిస్థితిని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు తొలినాళ్లలో చెప్పుకొచ్చారు.పాలన కేంద్రీకృతం కాకూడదన్నది.. గతంలో వైసీపీ చేసిన ప్రయత్నం. కానీ, అది ఫలించలేదు. మంత్రులు, నాయకులు అందరూ డమ్మీలయ్యారు. కేవలం వలంటీర్లే సర్కారు పెద్దలుగా.. సర్కారు దూతలు గా రాజ్యం చేశారు. ఫలితంగా.. వైసీపీ కొట్టుకుపోయింది. ప్రజలకు-నాయకులకు ఉండాల్సిన సున్నిత బంధం.. అనుబంధం రెండూ వీగిపోయాయి. కొన్ని కొన్ని నియోజకవర్గాల ల్లో(నారాయణస్వామి సహాపలువు రు) ఎమ్మెల్యేలు.. ప్రజలను పరిచయం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇది .. గత ఎన్నికల్లో వైసీపీకి చేటు చేసింది. అయితే.. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా.. నాయ ౹కులు, ప్రజలతో మమేకమయ్యే పరిస్థితిని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు తొలినాళ్లలో



చెప్పుకొచ్చారు. కానీ, ఆయన మాటలు.. కేవలం మాటలకే పరిమితం అవుతున్నాయి. నాడు వలంటీర్లు చక్రం తిప్పితే.. ఇప్పుడు జిల్లాల్లో కలెక్టర్లు చక్రం తిప్పుతున్నారు. అన్నీ తామై కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రారంభోత్సవాల నుంచి రిబ్బన్ కటింగుల వరకు అన్నీ కలెక్టర్ల చెప్పు చేతల్లోకి వెళ్లిపోయాయి.అంతేకాదు.. సవిత వంటి మహిళా మంత్రులను కూడా కలెక్టర్లు తప్పుదోవ పట్టిస్తున్న ఉదంతాలు తెరమీదికి వస్తున్నాయి. ఇక, హెూం శాఖలో ఏం జరుగుతోందో.. మంత్రి అనితకు తెలియడం లేదంటే.. అతి కాదు... నిజం. ఆమె రోజూ ఉదయాన్నే ఫోన్లు చేసినా.. ఒకరి ద్దరు స్పందిస్తున్నారు తప్ప.. మిగిలిన వారు స్పందించడం లేదు. దీనికి కారణాలు ఏంటనేది అందరికీ తెలిసిందే. పాలన కేంద్రీకృతం అయింది. కేవలం మాత్రమే పాలనను శాసిస్తు న్నారని ప్రచారం జరుగుతోంది.ఈ వ్యవహారం పార్టీల్లోనూ.. మంత్రుల మధ్య కూడా చర్చకు వస్తోంది. అయితే.. కలెక్టర్ల కారణంగా.. పాలన సజావుగా సాగుతుందని భావిస్తున్న ముఖ్యమంత్రి.. వారిపైనే ఎక్కువగా ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తోం ది. కానీ, దీనిని తమకు అనుకూలంగా మార్చుకున్న కొందరు కలెక్టర్లు.. దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభావం మంత్రులకు ఇబ్బందిగా మంత్రుల విన్నపం.

## తాగునీరే లేదు.. సైకిల్ ట్రాకులు కావాలా? సుప్రీం సీరియస్

**న్యూఢిల్లీ :**దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. ఒక పిటిషన్ విచారణ సందర్బంగా కీలక వ్యాఖ్యలు చేసిన సుప్రీం.. సదరు పిటిషన్ ను కొట్టేసింది. దేశ వ్యాప్తంగా ప్రత్యేకంగా సైకిల్ ట్రాకులు ఏర్పాటు చేయాలంటూ ఒక పిటిషన్ దాఖలైంది. దీన్ని విచారణకు చేపట్టింది సుప్రీంకోర్టు ధర్మాసనం. జస్టిస్ ఉజ్జల్ భూయాన్.. జస్టిస్ అభయ్ ఎస్.ఓకాల ధర్మాసనం విచారణ జరిపింది.ప్రజలందరికి ఉండేందుకు ఇల్లు.. తాగేందుకు మంచినీటి వసతి కల్పించేందుకు సరిపడా నిధుల్లేక రాష్ట్రాలు ఇబ్బంది పడుతున్నాయని పేర్కొంది. అవేమీ పట్టించుకోకుండా కొందరు సైకిల్ ట్రాకులు అంటూ పగటి కలలు కంటున్నారని మండిపడింది. 'మురికివాడలకు వెళ్లండి. అక్కడి ప్రజలు ఏ పరిస్థితుల్లో ఉంటున్నారో చూడండి. వారికి సరైన ఇంటి వసతి కల్పించేందుకు రాష్ట్రాల వద్ద నిధుల్లేవు. ప్రజలకు కనీస వసతులు కల్పించాలి" అన్న వ్యాఖ్యలు చేసింది.మనవి తప్పుడు ప్రాధాన్యతలు.. మన ప్రాధాన్యతలను సరి చేస్కోవాల్సిన అవసరం

## అక్రమ వలసదారుల మాటున.. యూకేలో భారత రెస్టారెంట్లు టార్గెట్!



**అమెరికా:**యూకే ప్రభుత్వం వాస్తవానికి మొన్నటివరకు అక్రమ వలసదారులపై కఠిన చర్యలను గురించి ఆలోచించలేదు. గత జూలైలో ప్రధాని కీర్ స్టార్మర్ ఎన్నికయ్యాక మాత్రం అక్రమ వలసలపై మాట్లాడారు.అమెరికా బాటలోనే అక్రమ వలసదారుల ఏరివేత పాట పాడుతున్న యునైటెడ్ కింగ్ డమ్ (యూకే) ఇప్పుడు మరింత ముందుకెళ్తోంది.. అక్రమ వలసదారుల ఏరివేతలో భాగంగా భారతీయ రెస్టరంట్‌లను టార్గెట్ చేసింది. వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పరిణామాలను బట్టి తెలుస్తోంది. అమెరికాలో అత్యధిక శాతం భారతీయ విద్యార్థులు పనిచేసేది భారతీయ హెూటళ్లలోనే. అందుకనే ట్రంప్ ఆంక్షలతో అక్కడ కల్లోలం రేగింది. ఇప్పుడు బ్రిటన్ కూడా ఇదే పనిచేస్తోంది.యూకే ప్రభుత్వం వాస్తవానికి మొన్నటివరకు అక్రమ వలసదారులపై కఠిన చర్యలను గురించి ఆలోచించలేదు. గత జూలైలో ప్రధాని కీర్ స్టార్మర్ ఎన్నికయ్యాక మాత్రం అక్రమ వలసలపై మాట్లాడారు. ఆ తర్వాత పెద్దగా పట్టించుకోలేదు. అయితే, అమెరికాలో ట్రంప్ చేస్తున్న చర్యలను చూసి యూకే కూడా అక్రమ వలసదారులపై ఉక్కు పాదం మోపాలని చూస్తోంది. ఇందులో ప్రధానంగా భారతీయ రెస్టరంట్లను లక్ష్యంగా చేసుకుంటుండడం ఆందోళన కలిగిస్తోంది.క్షుణ్ణంగా తనిఖీలు..'యూకే వైడ్ బ్లిట్జ్' పేరుతో వలసదారులు పనిచేసే భారత రెస్టరంట్లలో పెద్దఎత్తున సోదాలు చేయిస్తోంది యూకే సర్కారు. వీటితో పాటు కార్ వాష్ ఏరియాలు, కన్వీనియెన్స్ స్టోర్లు, బార్లపై ముందుగా అనుకున్నట్లే తనిఖీలు చేపట్టింది. సోమవారం వరకు 600 మందిని అరెస్టు చేసింది.హంబర్‌సైడ్ ప్రాంతంలోని ఓ భారతీయ రెస్టరంట్ పై జరిపిన సోదాల్లో చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న ఏడుగురిని యూకే ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. మరో నలుగురిని కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారిస్తున్నారు. దక్షిణ లండన్ లోని ఓ భారతీయ గ్రాసరీ గోదాంలో తనిఖీలు జరిపి ఆరుగురిని అరెస్టు చేశారు. మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు.చట్టాలను ఉల్లంఘించి వలసదారులకు అక్రమంగా ఉపాధి కల్పించే చర్యలను అడ్డుకోవడానికే ఈ కఠిన చర్యలు అని యూకే ప్రభుత్వం చెబుతోంది. గత నెలలో దాదాపు 828 ప్రాంగణాల్లో తనిఖీలు చేసి అక్రమంగా పనిచేస్తున్న 609 మందిని అరెస్టు చేశారు. దేశంలో అక్రమ వలసలు పెరిగాయి. ఇలాంటివారు చాలామంది పని చేస్తున్నారు. ఈ చట్ట వ్యతిరేక వలసలను ముగిస్తామని స్టార్మర్ ప్రకటించారు.

# బీటెక్ రవి సంచలనం దస్తగిరి బ్యారక్ లోకి అతడు వెళ్లటం చూశా



**కడప:**జైల్లో ఉన్న దస్తగిరిని జైలుకు వెళ్లి మరీ బెదిరించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి.పెను సంచనలంగా మారిన వైఎస్ వివేకా దారుణ హత్యకేసులో నిందితుడు ఆ తర్వాత రోజుల్లో అప్రూవర్ గా మారిన దస్తగిరిని జైల్లో అతడు ఉన్న బ్యారెక్ లోకి మరో నిందితుడి కుమారుడు వెళ్లి రావటాన్ని తాను చూసినట్లుగా టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పేర్కొన్నారు. ఆ సమయంలో తాను కూడా జైల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. కడప జైల్లో ఉన్న తాను తన ఎదుటి బ్యారెక్ లోనే దస్తగిరి ఉండేవాడని పేర్కొన్నారు.జైల్లో ఉన్న దస్తగిరిని జైలుకు వెళ్లి మరీ బెదిరించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి. ఈ బీటెక్ రవి రియాక్టు అవుతూ.. దస్తగిరి బ్యారెక్ లోకి చైతన్య రెడ్డి వెళ్లి రావటాన్ని తాను చూసినట్లుగా పేర్కొన్నారు. 2023 నవంబరు 28న దస్తగిరి ఉన్న బ్యారక్ లోని చైతన్యరెడ్డి వెళ్లాడన్న బీటెక్ రవి.. ఇలా వెళ్లటం మంచి పద్ధతి కాదని అప్పటి జైలు అధికారులకు తాను చెప్పినట్లుగా వెల్లడించారు. అయితే.. ఆ రోజు తన మాటల్ని జైలు అధికారులు పట్టించుకోలేదన్నారు.దస్తగిరి ఉన్న ఎస్-ఎస్ఆర్ బ్యారక్ ఎదురుగానే తాను ఉన్నానని.. తాను బెయిల్ మీద జైలు నుంచి రావటానికి ఒక రోజు ముందే చైతన్యరెడ్డి బ్యారక్ లోకి వెళ్లాడన్నారు. ఎయిర్ పోర్టులో పోలీసుల్ని బెదిరించారన్న అభియోగం మీద బీటెక్ రవిపై కేసు నమోదైంది. అతడ్ని కడప జైల్లో ఉంచారు. 2023 నవంబరు 14 నుంచి 29 వరకు జైల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేసిన బీటెక్ రవి.. "దస్తగిరి బ్యారక్ లోకి వెళ్లిన చైతన్య రెడ్డి అక్కడే చాలాసేపు ఉన్నారు. లోపల వారిద్దరి మధ్య ఏం జరిగిందో తెలీదు. అక్కడే ఉన్న సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలిస్తే తెలుస్తుంది. అయితే.. ఫుటేజ్ అందుబాటులో లేదని చెప్పటం అనుమా నాలకు తావిస్తోంది. దస్తగిరిని చైతన్య రెడ్డి కలిసి వచ్చిన తర్వాత ఎవరినీ కలవనీయలేదు. తనను చైతన్య రెడ్డి కలిసిన విష యాన్ని ఇంకెవరికి చెప్పకూడదన్న ఉద్దేశంతోనే దస్తగిరితో ఎవ రిని కలవనివ్వకుండా ఉండి ఉంటారు" అని పేర్కొన్నారు. బీ టెక్ రవి మాటలతో చైతన్యరెడ్డి మెడకు ఉచ్చు వ్యక్తమవుతోంది.

# ఇది లండన్.. బెంగాలీలో బోర్డు ఏంది? బ్రిటన్ ఎంపీ అసహనం

**బ్రిటన్ :**బ్రిటన్ రాజధాని లండన్ లోని తూర్పు ప్రాంతంలోని వైట్ చాపెల్ స్టేషన్ వద్ద బెంగాలీ.. ఇంగ్లిషు భాషల్లో ఒక సైన్ బోర్డును ఏర్పాటు చేశారు.రోజులు గడుస్తున్న కొద్దీ.. టెక్నాలజీ అంతకంతకూ పెరుగుతున్న వేళలో మనుషుల మధ్య సోదరభావం పెరగాల్సింది పోయి.. నా ప్రాంతం.. నా దేశం.. నా మతం.. నా కులం.. నా భాష.. ఇలాంటి సంకుచితత్వం పెరుగుతోంది. అర్థం లేని అంశాల్ని తెర మీదకు తీసుకొచ్చి భావోద్వేగాల్ని రెచ్చగొట్టేలా చేస్తున్న వైనాలు పెరుగుతున్నాయి. ఇలాంటి వేళ.. ప్రతి విషయానికి అనవసరంగా రియాక్టు అయ్యే కన్నా.. ఆలోచనల్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. బ్రిటన్ రాజధాని లండన్ లోని తూర్పు ప్రాంతంలోని వైట్ చాపెల్ స్టేషన్ వద్ద బెంగాలీ.. ఇంగ్లిషు భాషల్లో ఒక సైన్ బోర్డును ఏర్పాటు చేశారు.నిజానికి దీన్ని ఏర్పాటు చేయటంలో ఒక ఉద్దేశం ఉంది. కానీ.. ఆ విషయాన్ని వదిలేసిన బ్రిటన్ ఎంపీ రూపర్ట్ లోవ్ సోషల్ మీడియాలో ఒక పోస్టు చేశారు. ఇది లండన్.. ఇక్కడ బోర్డులు ఆంగ్లంలోనే ఉండాలంటూ.. బెంగాలీ, ఇంగ్లిష్ లో ఉన్న స్టేషన్ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇదిలా ఉండగా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ దీనిపై స్పందిస్తూ.. 'అవును' అంటూ సమాధానం ఇచ్చారు.బ్రిటన్ ఎంపీ వాదనకు మస్క్ సైతం సమర్థించటంతో ఈ పోస్టు వైరల్ గా మారింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరుదీన్ని స్వాగతిస్తుంటే.. మరికొందరు ఈ తీరును తప్పు పడుతున్నారు. ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇతర దేవాల సంస్కృతిని గౌరవించాల్సిన అవసరం ఉందని హితవు పలుకుతున్నారు. ఇంతకీ లండన్ లో ఒక బోర్డును బెంగాలీలో ఏర్పాటు చేయటమంటే మాటలు కాదు. దాని వెనుక ఏదో ఒక కారణం ఉండి ఉంటుంది.అదే విషయాన్ని అరా తీస్తే.. అసలు విషయం బయటకు వచ్చింది. తూర్పు లండన్ డెవలప్ మెంట్ కోసం బెంగాలీ సమాజం చేసిన సేవలను




గుర్తిస్తూ వైట్ చాపెల్ స్టేషన్ వద్ద ఇంగ్లిషుతో పాటు బెంగాలీలోనూ ఈ బోర్డు ఏర్పాటు చేశారు. మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ బోర్డు అప్పట్లో అందరి మన్ననలు పొందింది. ఈ రోజు.. బ్రిటన్ ఎంపీ ఇరుకు మనస్తత్వంతో చేసిన వ్యాఖ్యలు సరికావన్న మాట వినిపిస్తోంది.

# పోయిన వైసీపీ ఎంపీలు ఏమైనా మాస్ లీడర్స్ నా ?

**అమరావతి :** వైసీపీ నుంచి ఇప్పటికి నలుగురు ఎంపీలు బయటకు వెళ్లారు. మరి కొందరు ఆ లిస్ట్ లో ఉన్నారు అని ప్రచారం సాగుతోంది. అయితే దీని వల్ల వైసీపీకి రాజకీయంగా దెబ్బ పడుతుందా అన్నది కూడా అంతా చర్చించు కుంటున్నారు. నిజానికి ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి ఇలాంటివి దెబ్బగానే చూస్తారు. కానీ అలా వెళ్తున్న వారు అంతా ఎవరు అన్నది కూడా చూస్తారు. మాస్ లీడర్లు ఎవరైనా పార్టీని వీడినపుడు అతి పెద్ద చర్చ అవుతుంది. వైసీపీలో చూస్తే కనుక వెళ్ళిన వారి గురించి వైసీపీ ఫ్యూచర్ గురించి చర్చ సాగుతోంది.ఆర్ క్రిష్ణయ్య : ఇక ఒకసారి చూసుకుంటే వైసీపీ దారుణమైన ఓటమిని మూట కట్టుకుని ఎనిమిది నెలలు అయింది. ఈ మధ్యలో వైసీపీ నుంచి ఏకంగా నలుగురు రాజ్యసభ సభ్యులు పార్టీని వీడారు. వీరిలో ఆర్ క్రిష్ణయ్యది అసలు ఆంధ్రప్రదేశ్ కానే కాదు ఆయన తెలంగాణాకు చెందిన వారు. ఆయనను తీసుకుని వచ్చి వైసీపీ అధినేత జగన్ రాజ్యసభ సీటు ఇచ్చారు. కనీ ఆయన మాత్రం పార్టీ ఓడిపోగానే రాజీనామా చేశారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటానని బీసీ ఉద్యమాన్ని తిరిగి నిర్మిస్తాను అని చెప్పారు. అయితే చిత్రంగా ఆయన బీజేపీలో చేరడం ఆ పార్టీ తరఫున ఎంపీ కావడం అన్నది జరిగిపోయింది. ఈయన రాజీనామా వల్ల వైసీపీకి ఒక ఎంపీ సీటు తగ్గింది కానీ పార్టీ పరంగా రాజకీయంగా పెద్దగా నష్టం జరిగింది లేదనే అంటున్నారు. పైగా ఈయనకు ఓటు బ్యాంకు ఏపీలో లేదు అన్నది చెబుతున్న మాట.బీద మస్తాన్ రావు : మరో వైపు చూస్తే



బీద మస్తాన్ రావు అన్నాయన పార్టీని వీడిపోయారు. ఈయన బేసికల్ గా తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అక్కడ రాజ్యసభ సీటు కోసం ఎంతగానో ప్రయత్నం చేశారు. కానీ దక్కలేదు. ఆయన వైసీపీలోకి వచ్చి సీటు సాధించారు. ఇలా పార్టీ ఓడగానే అలా వైసీపీని వీడి మళ్ళీ టీడీపీలో చేరారు. ఆయన కూడా పార్టీ నుంచి మళ్ళీ అదే సీటు సాధించారు. ఈయన కు పెద్దగా అనుచర గణం లేదు. ఓటు బ్యాంక్ లేదు. పైగా బిజినెస్ మాన్. ఈయన వల్ల వైసీపీకి రాజకీయంగా ఇబ్బందులు ఉంటాయా అంటే సీటు పోవడం వేరేది ఉండదని అంటున్నారు.మోపిదేవి వెంకటరమణ : అలాగే మోపిదేవి వెంకట రమణ వైసీపీ రాజ్యసభ సీటు ఇస్తే పార్టీని వీడి వెళ్ళారు. ఈయన 2014, 2019లలో రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడినా మంత్రిని చేశారు. ఆ మీదట పెద్దల సభకు పంపించారు. అయితే ఎలాంటి విశ్వాసం లేకుండా ఆయన పార్టీని వీడి వెళ్ళిపోయారు. వరసగా రెండు సార్లు ఓడిన ఆయనకు ప్రత్యేకంగా ఓటు బ్యాంకు ఏమి ఉంటుంది అన్నది కూడా చర్చగా ఉంది.విజయసాయిరెడ్డి : ఇక వి విజయసాయిరెడ్డి. ఈయన వైసీపీలో మొత్తం తానే అన్నట్లుగా వ్యవహరించారు. నిజానికి ఈయన పొలిటీషియన్ కానే కాదు. వైఎస్సార్ కుటుంబానికి ఆడిటర్ కాబట్టి జగన్ తో పాటుగా జైలుకు వెళ్ళారు కాబట్టి ఆయనకు ఎక్కువ విలువ ఇచ్చారు జగన్. ఈయన తాను పొలిటికల్ గా బిగ్ ఫిగర్ అనుకుని బయటకు వెళ్ళారని అంటున్నారు. తాను వెళ్తే తన వెంట చాలా మంది వస్తారని భావించారని చెబుతారు. అయితే ఏ ఒక్కరూ వెళ్ళలేదు. దాంతో ఆయన పప్పులో కాలు వేశారు అని అంటున్నారు. కొద్ది రోజుల పాటు విజయసాయిరెడ్డి రాజీనామా గురించి చర్చ సాగింది. కానీ ఇపుడు ఆయనను ఎవరూ పట్టించుకోవడం లేదు అన్నది చర్చగా ఉంది.ఇంకా పాత రాజకీయాలు అనుకుని జంపింగులు చేస్తే వారి వెనక ఎవరూ ఉండరని అంటున్నారు. ఇప్పుడున్న వారిలో చాలా మందికి వ్యక్తిగతంగా ఓటు బ్యాంక్ లేదు అన్నది విశ్లేషణ. ఎవరికైనా పార్టీ గుర్తు మాత్రమే గుర్తింపు ఇస్తోంది. వైసీపీకి చూస్తే 40 శాతం ఓటు బ్యాంక్ ఉంది. మాస్ ఫాలోయింగ్ ఉన్న లీడర్లు కనుక పార్టీకి జత అయితే మరో అయిదారు శాతం ఓటింగ్ పెరుగుతుంది.ఇక రాజకీయాల్లో నాయకులు వస్తూంటారు పోతూంటారు. అది చాలా సాధారణం అయిన విషయంగా మారిన నేపథ్యంలో ఈ జంపింగులను చూసి వైసీపీ జడుసుకునేది లేదనే అంటున్నారు. ఆ పార్టీ ప్రజా పోరాటాలు జనాలతో ఉన్న కనెక్షన్ ఇవే ఎపుడూ చూడాల్సి ఉంటుంది.

# కల్తీ నెయ్యి కేసు... సిట్ రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు



**తిరుమల:**తిరుమల తిరుపతి దేవస్థానంలోని పవిత్రమైన శ్రీవారి లడ్డు, ప్రసాదం తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందనే విషయం తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై తెరపైకి వచ్చిన సంచలన ఆరోపణల నేపథ్యలో సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ సందర్భంగా.. కోర్టుకి సమర్పించిన రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు వెల్లడించింది. అవు ను... తిరుమల తిరుపతి దేవస్థానానికి ఏఆర్ డెయిరీ సరఫరా చేసిన ట్యాంకర్లలోని నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసినట్లుగా గతేడాది జూలై 16, 23 తేదీల్లో గుజరాత్ లోని ఎన్.డీ.డీ.బీ. కాఫ్ ల్యాబ్ కు సంబంధించిన ఓ నివేదిక సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సిట్ రిమాండ్ రిపోర్ట్ లో కీలక విషయాలు తెరపైకి వచ్చాయి.తిరుమల తిరుపతి దేవస్థానానికి తమిళనాడులోని దిండిగల్ లో ఉన్న ఏఆర్ డెయిరీ సరఫరా చేసిన నెయ్యి.. ఆ సంస్థ తయారు చేసింది కాదని.. దాన్ని ఉత్తరాఖండ్ లోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి తీసుకొచ్చారని.. భోలేబాబా డెయిరీ నుంచి ట్యాంకర్లలో తిరుపతి సమీపంలోని వైష్ణవి డెయిరీకి వచ్చేదని తేల్చిందని అంటున్నారు.అక్కడ దాన్ని చిన్న ట్యాంకర్లలో నింపి.. ఏఆర్ డెయిరీలోనే తయారుచేసినట్లు సీళ్లు అతికించి.. దానికి తప్పుడు ల్యాబ్ రిపోర్టులు, వారంటీ సర్టిఫికెట్లు జతచేసి టీటీడీకి పంపిం చేవారని.. ఈ సమయంలో ఏఆర్ డెయిరీ పేరిట భోలేబాబా సరఫర చేసిన నెయ్యి కల్తీదని సిట్ తేల్చిందని తెలుస్తోంది.గత ఏడాది జూన్ 12, 20, 25 తేదీల్లో ఏఆర్ డెయిరీ పేరిట వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యంగా లేదని టీటీడీ రిజక్ట్ చేయగా.. అవి తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి వెళ్లాల్సి ఉండగా.. తిరుపతి సమీపంలోని వైష్ణవి డెయిరీకి వెళ్లాయని.. ఏఆర్ డెయిరీ పేరుతో మోస పూరితంగా ఇదంతా నడిపించరని సిట్ తేల్చినట్లు తెలు స్తోంది.ఎవరీ పోమిల్ జైన్, విపిన్ జైన్?వాస్తవానికి 2019లో టీటీడీకి భోలేబాబా డెయిరీ నెయ్యి సరఫరా చేసేది. ఆ తర్వాత వైష్ణవి డెయిరీతో సంప్రదింపులు జరిపింది. ఇందులో భాగ ంగా... టీటీడీ టెండర్లలో పాల్గొనాలని, అవసరమైన నెయ్యి తాము సరఫరా చేస్తామని, కిలోకు 2-3 శాతం కమిషన్ ఇస్తా మని వారితో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విధంగా కొన్నాళ్లపాటు వైషణవి డెయిరీ పేరుతోనే సారఫరా చేసింది.ఈ క్రమంలో 2022 జూన్ లో నెయ్యి నాసిరకంగా ఉండటంతో టీటీడీ వాటిని తిరస్కరించింది. అనంతరం అడిగిన నివేదికలేవీ సమర్పించకపోవడంతో ఆ సంస్థపై అనర్హత వేటు వేసింది. అయినప్పటికీ ఎలాగైనా సరే ఏదో ఒక రూపంలో తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యి టెండర్లు కోదక్కించు కోవాలనుకున్న భోలేబాబా డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పామిల్ జైన్ లు ఈసారి ఏఆర్ డెయిరీ ని సంప్రదించారు.ఈ సందర్భంగా ఏఆర్ డెయిరీ ఎండీ ఆర్ రాజశేఖరన్ ను సంప్రదించారు. ఈ సందర్భంగా... టీటీడీ నెయ్యి సరఫరా టెండర్లలో పాల్గొనాలని.. మొత్తం నెయ్యి తామే సరఫరా చేస్తామని.. ఈ క్రమంలో కిలోకు రూ.3 వరకూ కమిషన్ ఇస్తామని ప్రతిపాదించగా.. అందుకు అంగీకరించిన ఏఆర్ డెయిరీ టెండరు వేసింది.ఈ సమయంలో ఈఎండీలు భోలేబాబా ఖాతాల నుంచి ఏఆర్ డెయిరీ ఖాతాల్లోకి వెళ్లతాగా. ఏఆర్ డెయిరీ తన పేరుతో టీటీడీకి చెల్లించింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కొన్నాళ్లుగా పామిల్ జైన్, విపిన్ జైన్ కోసం గాలిస్తుండగా.. వారి ఫోన్లు స్విచ్చాఫ్ చేసి, అజ్ఞాతంలోకి వెళ్లిపోయారని.. కొన్ని నెలలుగా ఇళ్లకు కూడా రావట్లేదని తేలిందని అంటున్నారు. అయితే ఎట్టకేలకు వారిని అరెస్ట్ చేశారని అంటున్నారు.

# టీటీడీ ఆఫీసుపై దాడి కేసులో ఇది మామూలు ట్విస్ట్ కాదు!



**కృష్ణాజిల్లా :**వైసీపీ ప్రభుత్వ హయాంలో కృష్ణాజిల్లా గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఈ దాడి కేసులో సోమవారం ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... ఈ కేసుతో తనకు సంబంధం లేదని ఫిర్యాదు దారుడే అఫిడవిట్ సమర్పించారు. దీంతో... ఈ విషయం సంచలనంగా మారింది.అవును... గన్నవరం తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరైన ఫిర్యాదుదారుడు సత్యవర్థన్.. తనకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని అఫిడవిట్ సమర్పించారు. దీంతో.. వాట్ నెక్స్ట్ అనేది ఆసక్తిగా మారింది.వాస్తవానికి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గన్నవరం టీడీపీ ఆఫీసులో ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్థన్ ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు కేసు నమోడు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో పాటు 88 మందిని నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో ఇప్పటికే సుమారు 45 మందిని అరెస్ట్ చేశారు.ఈ నేపథ్యంలో.. వంశీ సహా మరికొంతమంది బెయిల్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లారు. అయితే.. కింది కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం సూచించగా.. వీరంతా విజయవాడలోనే పిటిషన్లు దాఖలు చేశారు! ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ కేసుల న్యాయస్థానంలో వాటిపై వాదనలు ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలోనే ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... కోర్టుకు హాజరైన సత్యవర్థన్.. ఈ కేసుతో తనకు సంబంధం లేదని.. ఆ సంఘటన జరిగిన సమయంలో అసలు తాను అక్కడ లేనని.. పోలీసులు బలవంతం చేసి, సాక్షిగా పిలిచి సంతకం చేయించుకున్నారని న్యాయమూర్తికి చెప్పారు.ఈ నేపథ్యంలో పోలీసుల నుంచి తనకు రక్షణ కల్పించాలని.. తాను ఈ కేసును ఉపసంహరించుకుంటానని కోర్టుకు తెలిపారు! దీంతో... తదుపరి విచారణను కోర్టు మంగళవారానికి వాయిదా వేయగా... నెక్స్ట్ ఏమి జరగబోతోంది అనేది ఆసక్తిగా మారింది.

## లగ్జరీ ఇళ్ల ధరలు ఎంతలా పెరుగుతున్నాయంటే?



**ఢిల్లీ:**విలాసవంతమైన ఇళ్లకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దీనికి సంబంధించిన వివరాలతో ఒక నివేదికను సిద్ధం చేసింది నైట్ ఫ్రాంక్ సంస్థ. ఈ రిపోర్టును చదివితే లగ్జరీ ఇళ్లకు ఇంత డిమాండా? వాటి ధరలు పెరుగు తున్న వైనం చూస్తే.. ఆశ్చర్యపోవాల్సిందే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రెండ్ కు తగ్గట్లే.. మన దేశంలోని ప్రధాన నగరాల్లోని లగ్జరీ ఇళ్లు ఇదే విధంగా ఉన్నాయని చెబుతున్నారు.ప్రైమ్ గ్లోబల్ సిటీస్ ఇండెక్స్ క్యూ4, 2024 పేరుతో విడుదలైన రిపోర్టును చూస్తే.. ప్రపంచంలో అత్యంత వేగంగా లగ్జరీ ఇళ్ల ధరల పెంపులో సియోల్ మొదటి స్థానంలో ఉంది, 18.4 శాతంతో దూసుకెళు తోంది. ఆ తర్వాతి స్థానంలో మనీలా 17.9 శాతం.. దుబాయ్ 16.9 శాతం.. టోక్యో 12.7 శాతం.. నైరోబీ 8.3 శాతంతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి.మన దేశానికి వస్తే ఢిల్లీతో పాటు ముఖ్యనగరాల్లో విలాసవంతమైన ఇళ్ల ధరల పెంపులో స్పీడ్ కనిపిస్తోంది. గత ఏడాది 16వ స్థానంలో ఉన్న ఢిల్లీ ఈసారి ఆరో స్థానానికి చేరింది. ముంబయి ఏడో స్థానానికి దూసుకెళ్లటం గమనార్హం. బెంగళూరు 27వ స్థానం నుంచి 13వ స్థానానికి చేరుకుంది. జాబితాలో పేర్కొన్న 44 నగరాల్లో 34 నగరాల్లో ధరలు పెరిగిన వైనం ఈ రిపోర్టు వెల్లడించింది.
ఇదిలా ఉండగా.. రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరగటం ఖాయమంటున్నారు. దీనికి కారణం లేకపోలేదు. లగ్జరీ ఇళ్ల కొనుగోలుకు స్థిరమైన ఆర్థిక వ్యవస్థ.. సానుకూల మార్కెట్ సెంటిమెంట్ సానుకూలంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో లగ్జరీ ఇళ్ల ధరలు మరింత దూసుకెళతాయన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# హైదరాబాద్ మెట్రో విస్తరణకు వ్యతిరేకంగా హైకోర్టులో పిల్



**హైదరాబాద్:**హైదరాబాద్ మెట్రో విస్తరణకు వ్యతిరేకంగా తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలైంది. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్ ను దాఖలు చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హైదరాబాద్ మెట్రో ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోలను ప్రతివా దులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మా ణంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణం చేపడుతున్నారని పేర్కొంటూ.. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యం తరం వ్యక్తం చేసింది.తెలంగాణ వారసత్వ చట్టం 2017 ప్రకారం.. చారిత్రక కట్టడాలను రక్షిం చాలని పేర్కొంది. పాతబస్తీ ప్రతిపాదిత మెట్రోమార్గం సమీపంలో చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురానా హవేలి, మొఘల్ పురా సమాధులు వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది.మెట్రో రైలు నిర్మాణం కారణంగా ఈ స్మారక చిహ్నాలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం తదుపరి పనులు చేపట్టే ముందు హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదం పొందాలని కోరింది. అప్పటివరకు పనులను నిలిపివేయాలని ఏపీడబ్ల్యూఎఫ్ హైకోర్టును విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 17న హైకోర్టు ఈ విషయంపై తదుపరి విచారణకు ఆదేశిస్తూ వేసింది.

# హైదరాబాద్ లోని పాఠశాలలకు శుక్రవారం సెలవు..

**హైదరాబాద్:**హైదరాబాద్, తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని పాఠశాలలు శుక్రవారం సెలవు పాటించనున్నాయి. ఆ రోజు ఆప్షనల్ హాలిడే కావున అన్ని పాఠశాలలు సెలవు ప్రకటించవు. కొన్ని విద్యా సంస్థలు మాత్రమే ఫిబ్రవరి 14న మూసివేయబడతాయి. షబ్-ఎ-బరాత్ సందర్భంగా తెలంగాణ సర్కారు ఫిబ్రవరి 14న సెలవు ప్రకటించింది. ఇస్లామిక్ క్యాలెండర్ లో ఎనిమిదో నెల అయిన షాబాన్ 15వ తేదీన జరుపుకునే షబ్-ఎ-బరాత్ కు తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది.ఆప్షనల్ హాలిడే రాష్ట్ర ప్రభుత్వం తన క్యాలెండర్ లో ఫిబ్రవరి 14న షబ్-ఎ-బరాత్ కు సెలవు ప్రకటించినప్పటికీ.. దానిని సెలవుదినంగా కాకుండా ఆప్షనల్ హాల్ డే కింద చేర్చింది. షబ్-ఎ-బరాత్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలందరికీ



పవిత్రమైన రోజు. చంద్రుడు ఇప్పటికే కనిపించినందున ఈ శుక్రవారం(ఫిబ్రవరి 14) సెలవు దినంగా పాటించనున్నారు. షబ్-ఎ-బరాత్ సందర్భంగా హైదరాబాద్, తెలంగాణలోని ఇతర జిల్లాల్లోని కొన్ని పాఠశాలలు మాత్రమే శుక్రవారం సెలవు దినంగా పాటిస్తాయి."క్షమాపణ రాత్రి" అని కూడా పిలువబడే షబ్-ఎ-బరాత్‌ను ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున మసీదులను దీపాలతో అలంకరిస్తారు. రాత్రంతా జాగారాలు చేస్తూ ప్రార్థనలు చేస్తారు. సాయంత్రం వేళల్లో చాలా మంది తమ ప్రియమైన వారి సమాధులను సందర్శిస్తారు. కొందరు షబ్-ఎ-బరాత్ రోజున ఉపవాసం ఉంటారు.ఫిబ్రవరిలో సెలవుల జాబితా షబ్-ఎ-బరాత్ సందర్భంగా తెలంగాణలో కొన్ని పాఠశాలలు మాత్రమే సెలవును పాటిస్తాయి. ఫిబ్రవరి 14 సాధారణ సెలవుదినం కానప్పటికీ, రాష్ట్రంలోని కొన్ని పాఠశాలలు వచ్చే శుక్రవారం మూసివేయబడతాయి.ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్రం మూడు సెలవులను పాటించబోతోంది. ఒకటి సాధారణ సెలవు దినం కాగా.. రెండు ఆప్షనల్ హాలిడేలు ఫిబ్రవరి లో ఉన్నాయి. ఆప్షనల్ హాలిడేస్ ఏంటంటే..ఉంది.

## కొత్త రేషన్ కార్డు అప్లై చేసుకునేవారికి గుడ్ న్యూస్



**హైదరాబాద్:**కొత్త రేషన్ కార్డులపై గత కొన్ని రోజులుగా నెలకున్న సందిగ్ధతకు తెరపడింది. కొత్తగా రేషన్ కార్డు అప్లై చేసుకునే వారికి ప్రభు త్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా రేషన్ కార్డులు అప్లై చేసుకునే వారు ఇక నుంచి మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు నిన్నటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయింది. ఒక్కో దరఖాస్తుకు రూ.50 మాత్రమే తీసుకోవాలని మీసేవ కేంద్రాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.వాళ్లు మళ్లీ దరఖాస్తు అవసరం లేదు..ఈ మేరకు సోమవారం సివిల్ సప్లయిస్ భవనంలో జరిగిన సమావేశంలో మీసేవ అధికారులతో ఆ శాఖకు సంబంధించిన అధికారులు సమావేశం అయ్యారు. మీసేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకోసం దరఖాస్తులను స్వీకరించేందుకు అధికారులు అంగీకరించారు. మరోవైపు.. ప్రజాపాలన లేదా కులగణన ప్రక్రియ ద్వారా అప్లై చేసుకున్న వాళ్లు మళ్లీ ఇప్పుడు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. ప్రజాపాలన, కులగణన లో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని మళ్లీ దరఖాస్తు అవసరం లేదని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల తెలిపారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని దీంతో.. డూప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. తెల్లరేషన్ కార్డు కోసం గ్రామాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలు లోపు వార్షికాదాయం ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో మాగాణి మూడున్నర ఎకరాలు, చెలక ఏడున్నర ఎకరాల గరిష్ఠ పరిమితిని విధించింది.

## వాట్సప్ ద్వారా కనకదుర్గమ్మ దర్శనం టికెట్లు



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. పరిపాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టింది. దీన్ని విజయవంతంగా అమలు చేస్తోంది.వివిధ రకాల సేవలు, సర్టిఫికెట్ల కోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ ఇక తప్పినట్టయింది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పాలనాపరమైన సంస్కరణలకు చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్ తెర తీసింది. ఈ క్రమంలో కిందట నెల 18వ తేదీన వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించింది.దీన్ని మరింత ముందుకు తీసుకెళ్తోన్నాయి ప్రఖ్యాత ఆలయాలు. తిరుమలలో వసతిగదుల కేటాయింపు వ్యవస్థను మరింత పారదర్శకంగా నిర్వహించడానికి వాట్సప్ ద్వారా సమాచారం ఇచ్చే ప్రక్రియను టీటీడీ త్వరలో చేపట్టబోతోంది. ఆన్‌లైన్ ద్వారా గదులను బుక్ చేసుకున్న వారికి వాట్సప్ ద్వారా సమాచారాన్ని అందజేయడానికి కసరత్తు చేపట్టింది.వసతి గదులు కేటాయింపు పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ వివరాలను వాట్సప్ ద్వారా చేరవేసేలా మార్పులుచేర్పులు చేపట్టనుంది. భక్తులకు మరింత నాణ్యమైన సేవలను అందించే క్రమంలో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా వారు ఎదుర్కొంటోన్న ఇబ్బందులను తొలగించడానికి ప్రాధాన్యత ఇస్తోంది.పాలనాపరమైన సంస్కరణలను చేపట్టడం వల్ల క్రౌడ్ మేనేజ్‌మెంట్ మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తోంది. తిరుమల, తిరుపతిల్లో గల వసతి గదుల బుకింగ్ భారీగా ఉంటోంది. తిరుపతి ప్రధాన బస్టాండ్ సమీపంలో శ్రీనివాసం, రైల్వే స్టేషన్ ఎదురుగా విష్ణునివాసం వసతి భవనాలు ఉన్నాయి. ఈ రెండు చోట్లా గదులను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు.

## కుంభమేళా నుంచి తిరిగొస్తూ తిరిగిరాని లోకాలకు.. ఏపీకి చెందిన ఏడుగురు దుర్మరణం



**ప్రయాగ్‌రాజ్:జబల్‌పుర్‌లో:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లి తిరిగివస్తూ.. ఏపీ వాసులు రోడ్డు ప్రమా దానికి గురయ్యారు. ఈ విషాద ఘటనలో ఏడు గురు చనిపోయినట్టు అధికారులు వెల్లడించారు. జబల్‌పుం ˉలోని సిహెూరా సమీపంలో ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఎదురుగా వన్ వేలో వస్తున్న ఓ ట్రక్కు బలంగా ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సులో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయి నట్లుగా జబల్‌పూర్ కలెక్టర్ దీపక్ కుమార్ సక్సేనా వాపోయారు.హైవే పైకి ట్రక్కు రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మరికొందరు మినీ బస్సులో చిక్కుకుపోగా.. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.ఘటనా స్థలానికి చేరుకున్న జబల్‌పూర్ ఎస్పీ ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాదంలో చనిపోయిన వారు ఏపీలోని ఏ జిల్లాకు చెందిన వారో ఇంకా స్పష్టత రాలేదని వివరించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

# జమిలి ఎన్నికల జెండా బీజేపీ అజెండా ?

**మహారాష్ట్ర :**దేశంలో వాతావరణం పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉంది. దాంతో బీజేపీ తన అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కోటీ తీస్తోంది. జనసంఘ్ కాలం నాటి నుంచి బీజేపీకి కొన్ని విధానాలు ఉన్నాయి. అవి డిమాండ్లుగా మారినా కాలం కలసి రాక ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. ఇపుడు అయితే అలా కాదు బీజేపీ పట్టిందల్లా బంగారమే అందుకే బీజేపీ జమిలి ఎన్నికల డిమాండుని సాకారం చేసుకునే పనిలో పడింది.ఒకే దేశం ఒకే ఎన్నికలు అన్నది బీజేపీ నినాదం. దేశంలోని లోక్ సభతో పాటు అసెంబ్లీలకు అలాగే స్థానిక సంస్థలకూ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని భావిస్తోంది. దీని వల్ల దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగి ఆదాయం ఖర్చు కాలం అన్నీ ఆదా అవుతాయని ఎన్నికల కోడ్ పేరుతో అభివృద్ధి ఆగదని అలాగే ఎంతసేపూ ఎన్నికల ప్రచారాలు రాజేయాలతో పార్టీల మధ్య సఖ్యత లేక అభివృద్ధి విషయంలో కలసి రాకుండా పోతున్నాయని భావిస్తోంది.ఇదిలా ఉంటే శీతాకాల సమావేశాలలో జమిలి ఎన్నికల బిల్లుని పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బీజేపీ దానిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు పంపించింది. అక్కడ నుంచి తిరిగి పార్లమెంట్ కి ఈ బిల్లు వస్తుంది. బడ్జెట్ సమావేశాలు రెండవ సెషన్ మార్చి నుంచి మొదలై ఏప్రిల్ దాకా




సాగుతాయి. ఆ మధ్యలో జమిలి బిల్లుని సభలో ప్రవేశపెట్టాలని చూస్తోంది.ఈ లోగా లోక్ సభ రాజ్యసభలలో మెజారిటీని సరిచూసుకుంటోంది. లోక్ సభలో 360 మంది దాకా ఎంపీలు ఉంటే బిల్లు ఆమోదం పొందుతుంది. ఎన్డీయేకు మూడు వందల మంది దాకా ఉన్నారు. అయితే జమిలికి వైసీపీ లాంటి పార్టీల మద్దతు ఉంటుంది. అలాగే ఉద్ధవ్ థాక్రే శివసేన, శరద్ పవార్ ఎన్సీపీ నుంచి ఎంపీలను కూడా ఈ వైపుగా ఆకట్టుకునే పనిలో ఉన్నారని అంటున్నారు.
మొత్తానికి లోక్ సభలో రాజ్యసభలో జమిలి బిల్లు ఆమోదం పొందితే ఆ తరువాత దేశంలోని 14 రాష్ట్రాల అసెంబ్లీలలో బిల్లు ఆమోదం పొందాలి. ఇపుడు చూస్తే బీజేపీ ఎన్డీయే మిత్రులతో కలిసి 21 రాష్ట్రాలలో అధికారంలో ఉంది. అందువల్ల ఆ పని కూడా సులువుగా సాగుతుందని అంటున్నారు.దాంతో 2027 ఫిబ్రవరిలో దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ ముహూర్తంగా పెట్టుకుంది అని తెలుస్తోంది. ఈ ఏడాది బీహార్ లో జరిగే అసెంబ్లీ ఎన్నికల తరువాత దేశంలో అసెంబ్లీలకు ఎన్నికలు ఉండవని అంటున్నారు. ఎందుకంటే ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడులకు 2026 అర్ధభాగంలో ఎన్నికలు ఉన్నాయి. వాటిని 2027 జమిలిలో కలుపుతారు అని అంటున్నారు.ప్రస్తుతం దేశంలో ఎన్నికలు అయిన అన్ని రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు ఖాయం. అలా చూస్తే ఢిల్లీతో సైతం అని చెప్పాలి. ఒకే పార్టీ ఒకే ఎన్నిక పేరుతో జాతీయ స్థాయిలో అంశాలను ప్రచారంలోకి తీసుకుని రావడం ద్వారా కాంగ్రెస్ మధ్యేవాద పార్టీలు ప్రాంతీయ పార్టీలను ఈ దెబ్బతో పక్కకు నెట్టి దేశమంతా గెలవాలని బీజేపీ చూస్తోంది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దాని కంటే ముందు జరిగిన హర్యానా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల విజయంతో బీజేపీకి జమిలి ఎన్నికల మీద గొప్ప ధైర్యం వచ్చేసింది అని అంటున్నారు.

# ఆ ఊరికి సర్పంచ్ కావాలంటే.. కోతుల్ని పట్టాల్సిందేనా ?

**హనుమకొండ :**వినడానికి విడ్డూరంగా ఉన్నా కూడా ఇది నిజం. ఆ ఊరికి సర్పంచ్ కావాలంటే గ్రామంలోని కోతులని పట్టుకోవాలని తేల్చి చెబుతున్నారు. దీంతో ఆ గ్రామంలో కోతుల బెడద పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వారికి కొత్త తిప్పలు తెచ్చిపెట్టిందని అంటున్నారు. దాంతో ఊర్లో రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు తీరుస్తాం అని కాకుండా.. కొత్తగా కోతులను వెళ్లగొడతాం.. మాకే ఓట్లెయ్యండి అంటూ ఆశావహులు ప్రచారానికి సిద్ధం అవుతున్నారంట. ఇంతకీ ఆ ఊరు ఏంటి.. ఈ కొత్త ప్రచారానికి కారణం ఏంటో తెలుసుకుందాం....తెలంగాణలో మరికొద్ది నెలల్లోనే పంచాయతీ ఎన్నికలకు సైరన్ మోగనుంది. దీంతో ఆశావహులు అంతా ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇటీవల కాలంలో గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా రాష్ట్రంలో ఏ మూలన చూసినా కోతుల బెడద ఎక్కువైంది. రాష్ట్రంలో ఏకంగా 35 లక్షలకు పైగా కోతులు ఉన్నాయని.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కోతుల దాడుల్లో బాధితులుగా ఉంటున్నారు. కోతుల దాడిలో గాయపడటంతో పాటు గుంపుగా దాడి చేయడంతో ప్రాణాలు సైతం కోల్పోయిన సంఘటనలూ కూడా ఉన్నాయని వాపోతున్నారు.పంట పొలాలను సైతం కోతులు ఇష్టానుసారంగా నాశనం చేసి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని వాపోతున్నారు. అందుకే ఈ క్రమంలోనే ఈసారి గ్రామాల్లో సర్పంచ్ గా ఎన్నికల్లో పోటీ చేసేవారు కోతుల సమస్యే ప్రధానంగా ప్రచారంలో దిగనున్నారు. ప్రజలు సైతం కోతుల బెడదను తీర్చేవారినే సర్పంచ్‌గా.. ఎంపీటీసీగా గెలిపిస్తామంటూ హామీ ఇస్తున్నారట. దాంతో సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావహులు కూడా ఇప్పటి నుంచే కోతులను పట్టించే పనిలో బిజీ అవుతున్నారని ప్రచారం జరుగుతోంది.
2019లో కూడా ఇదే తరహాలో..2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కోతుల బెడద తీర్చినందుకు హనుమకొండ జిల్లాలో ఒకరిని సర్పంచ్‌గా గెలిపించారు. జిల్లాలోని భీమదేవరపల్లి



మండలం కొత్తకొండకి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ డ్రైవర్ దూడల సంపత్ భార్య సర్పంచ్ గా గెలిచారు. అందుకోసం ఆయన రోజుకో వేషం వేసుకుని కోతులను గ్రామం నుంచి తరిమేశాడట. అందరి సహకారంతో రూ.లక్ష వరకు విరాళాలు సేకరించి ఏపీ నుంచి మంకీ క్యాచర్‌లను పిలిపించి కోతులను అటవీ ప్రాంతంలో వదిలేలా చేశాడట. దాంతో ఆ ఎన్నికల్లో సంపత్ భార్య ప్రమీలను గ్రామస్తులు సర్పంచ్‌గా గెలిపించినట్టు చెబుతున్నారు.

# వల్లభనేని వంశీ సహా 88 మందికి భారీ ఊరట టీడీపీకి బిగ్ షాక్..!

**విజయవాడ :**ఏపీలో గత ఎన్నికలకు ముందు జరిగిన గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సహా 88 మందికి భారీ ఊరట లభించింది. అప్పట్లో టీడీపీ ఆఫీసుపై దాడి చేశారంటూ వల్లభనేని వంశీతో పాటు మొత్తం 88 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్న తరుణంలో ఫిర్యాదు దారు అయిన టీడీపీ ఆఫీసు ఆపరేటర్ సత్యవర్ధన్ భారీ ట్విస్ట్ ఇచ్చాడు.అప్పట్లో గన్నవరంలో టీడీపీ ఆఫీసుపై వల్లభనేని వంశీ ప్రోత్సాహంతో విజయవాడ నుంచి వచ్చిన వైసీపీ నేతలతో పాటు స్థానిక నేతలు కూడా దాడికి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై టీడీపీ ఆఫీసులో పనిచేస్తున్న సత్యవర్ధన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరిపై అట్రాసిటీ కేసు సహా పలు కేసులు నమోదు చేశారు. ఈ దెబ్బకు వంశీ అమెరికాకు వెళ్లినపోయినట్లు ప్రచారం జరుగుతోంది. మిగతా నిందితులు



మాత్రం కోర్టు విచారణలకు హాజరవుతున్నారు. ఈ తరుణంలో కేసు యూటర్న్ తీసుకుంది.ఈ కేసులో అప్పట్లో వైసీపీ నేతలపై ఫిర్యాదు చేసిన గన్నవరం టీడీపీ ఆఫీసు ఉద్యోగి సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. అప్పట్లో తనను సాక్షిగా పెట్టి కేసు నమోదు చేశారని, సంతకం తీసుకున్నారని ఆయన నేరుగా ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో మెజిస్ట్రేట్ వద్దకు వచ్చి వాంగ్మూలం ఇచ్చారు. తనకూ ఈ కేసుతో సంబంధం లేదని తేల్చిచెప్పేశారు. అసలు ఆ దాడి జరిగినప్పుడు తాను అక్కడ లేనని కూడా సత్యవర్ధన్ తేల్చేశారు. దీంతో పాటు తనకు పోలీసుల రక్షణ కల్పించాలని, ఈ ఫిర్యాదును వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ఇవాళ కోర్టు తన నిర్ణయం వెల్లడించనుంది.మరోవైపు గన్నవరం టీడీపీ ఆఫీసుపై వైసీపీ హయాంలో దాడి జరిగినా అప్పట్లో కేసు నమోదు చేసిన పోలీసులు కీలక నిందితుల్ని మాత్రం అరెస్టు చేయలేదు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పక్కాగా ఈ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు కావడం తథ్యమని టీడీపీ నేతలు భావించారు. కానీ ఇప్పుడు ఫిర్యాదు దారే యూటర్న్ తీసుకోవడంతో వంశీ సహా 88 మంది బయటపడే అవకాశం ఉంది. అదే సమయలో టీడీపీకి భారీ షాక్ తప్పడం లేదు.

# ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు

**ముధోల్, ఫిబ్రవరి 11:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. ఎండాకాలం సమీపించడంతో ఇప్పటి నుండే ఇటుకల వ్యాపారం మొదలైంది. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి, కనీస నిబం ధనలు పాటించకుండా యథేచ్ఛగా వ్యాపారం కొనసాగించడం పలు సమస్యలకు దారితీస్తోంది. కనీసం అధికారులు అక్రమ ఇటుక బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. వేసవి కాలంలో ఇళ్ళ నిర్మాణాలు ఎక్కువ జరగడంతో, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఇటుకలను వాడుతున్నారు. దీంతో వీటికి మంచి గిరాకీ వుంది.ఈ నేపథ్యంలో మండలంలో బైంసా నిజామాబాద్ జాతీయ రహదారి వెంట భారీస్థాయిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పచ్చని పంట పొలాల మధ్య ఇలా ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల పక్కనే ఉన్న పంటలకు నష్టం వాటిల్లుతోందని పలువురు రైతులు



వాపోతున్నారు. రోడ్డు పక్కనే బట్టీలకు నిప్పు పెట్టడంతో రోడ్డు మొత్తం పొగతో నిండుతోంది. దీంతో ఆ దారిలో వచ్చి వెళ్లే ప్రయాణికులకు పలు సమస్యలు తలెత్తుతున్నాయని, పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.సమస్యల్లో పలు గ్రామాలు..ముధోల్ మండలంలోని న్యూముద్గల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కనే ఓ యజమాని ఇటుక బట్టీలు నిబంధనలకు విరుద్ధంగా తయారు చేయడంతో పాఠశాల కిటికీల్లో నుండి పొగ, దుమ్ము, దూళితో నానారకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ పక్క విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరో పక్క నివాస గృహాలు పక్కనే ఇటుక బట్టీలు తయారు చేయడం వల్ల దుమ్ము, దూళి, పొగ, వాసన లాంటివి ప్రత్యక్షంగా పరిసర గ్రామాలను చుట్టుముట్టుతున్నాయి.

# టోల్ గేటు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి పై అధికారులు జోక్యం చేసుకోవాలి

### సిపిఐ ధనుంజయ నాయుడు డిమాండ్ ఆర్డీవోకు ఇచ్చిన వినతిపత్రంలో సిపిఐ విజ్ఞప్తి



**హుజూర్ నగర్( :** నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న చిల్లేపల్లి టోల్గేట్ యాజమాన్యంపై అధికారులు తక్షణ చర్యలు వేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు నేరేడుచర్లకు చెందిన సిపిఐ బృందం హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాత నిబంధనల ప్రకారం యాజమాన్యం వ్యవహరించాలని 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను లోకల్ యూనిట్ గా పరిగణించి వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అలాగే టోల్గేట్ లో పనిచేసే సిబ్బందిని స్థానికులకే కేటాయించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా నిర్లజ్జగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నాలు ఇతరత్రా రూపాల్లో ఉద్యమం చేసినప్పటికీ టోల్ గేట్ యాజమాన్యంలో ఎలాంటి చలనం లేదని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ధర్నాలు రాస్తారోకో లే కాకుండా అవసరమైతే నిరాహార దీక్షలకు కూడా సిద్ధమై ఉన్నామని ఆయన తెలిపారు

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, జక్కుల రమణ తదితరులు ఉన్నారు.

# బట్టలు ఆరవేస్తుండగా విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**సత్తుపల్లి ఫిబ్రవరి11 :** బట్టలు ఆరేస్తుండగా ఐరన్ తీగకు విద్యుత్ సరఫరా రావడం తో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూలి జీవనాధారంగా పనిచేసే పానేం సరస్వతి(49) పని ముగించుకొని కూలీ పనులకు వెళ్లే ఆత్రుతలో బట్టలు ఉతికి తీగ మీద ఆరేస్తుండగా ఒక్కసారి షాక్ గురై పెద్దగా కేకలు పెట్టింది. చుట్టు పక్కల వారు గమనించి హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, వైద్యం అందిస్తుండగా గంటకు మృతి చెందినది. మృతి రాలుకు రెండు నెలల క్రితమే భర్త మృతి చెందాడు. కుమార్తె,కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ లకు టెండర్లు పిలవండి





**తిరుపతి జిల్లా :** నియోజకవర్గ సమస్యలపై జేసీ, సిఎండి లకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి వానెల్లూరు లో ఎంఐజి లే అవుట్ ఏర్పాటుకు జేసీ కి వినతివిద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలని సిఎండి కి వినతి సత్యవేడు మండలం వానెల్లూ రు వద్ద తుడా పరిధిలో ఐ ఎం జి మిడిల్ ఇన్కమ్ గ్రూప్ లే అవుట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్ కు ఎమ్మెల్యే చేరుకొని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుడా పరిధిలోని ఈ లే అవుట్ ఏర్పాటు చేయడం వల్ల మధ్య తరగతి ఉద్యోగులకు, ప్రజలకు తక్కువ ధరకు ఇంటి ప్లాట్లు అందుతుందన్నారు. తన కోరికకు జేసీ సానుకూలంగా స్పందించారని, పరిశీలించి త్వరలో ఈ భూములు పంపిణీకి చర్యలు తీసుకుంటామని జేసీ శుభం బన్సల్ తెలిపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. విద్యుత్ సబ్ స్టేషన్ లకు టెండర్లు పిలవండి అక్కడ నుండి జిల్లా ఎపిఎస్పీడీసీఎల్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని సత్యవేడు నియోజకవర్గంలో మంజూరైన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లకు త్వరగా టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని సీఎండీ కే.సంతోష రావును కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం అందించి ఎమ్మెల్యే సమస్యను వివరించారు.ఇందుకు సిఎండి సానుకూలం గా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# ప్రతి పేద కుటుంబాన్ని ఆపేయంగా పలకరిస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల కుటుంబం



**/శ్రీకాళహస్తి :** అదేవిధంగా ఏ కార్యకర్తకు కష్ట మొచ్చినా మీ వెంట మేము న్నామని భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఇలాంటి ఎమ్మెల్యేలు ప్రతి నియోజకవర్గంలో ఉండాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజ లందరూ మనస్ఫూర్తి గా కోరుకుంటున్నాను. అందులో భాగంగానే ఇటీవల రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులైన శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ అటెండర్ మునీంద్ర,వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బొజ్జల రిషితా రెడ్డి.

# భూపతిశ్వర ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగింపు



**తిరుపతి జిల్లా :** తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం మఠం వద్ద శ్రీభూపతిశ్వర ఆలయ ప్రాంగణంలో విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. పిచ్చి మొక్కలతో ఆలయ ప్రాంగణం నిండిపోవడంతో కొందరు ముదిరాజ్ కులస్తులు సమాచారాన్ని మండల ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షుడు మురళి ( చికెన్చిన్న) దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చికెన్ చిన్న వెంటనే స్పందించి మంగళవారం తమ సొంత నిధులతో జెసిబి వాహనం ద్వారా ఆలయ ప్రాంగణం లోని పిచ్చి మొక్కలను తొలగించడంతో శ్రీ భూపతేశ్వర ఆలయ ప్రాంగణం పూర్తిగా పరిశుభ్రత నెలకొంది.ముదిరాజ్ సేవా సంఘం అధ్యక్షులుగా మురళి బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే విద్యార్థుల కు నోటు పుస్తకాలు పంపిణీ, ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఆలయ ప్రాంగణాల్లో పిచ్చి మొక్కలు తొలగింపు వాటి పనులు చేపట్టి సేవానిరతి చాటడం పట్ల స్థానిక ముదిరాజ్ సేవా సంఘం సభ్యులు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సమర్థవంతమైన సేవలు అందిస్తున్న తిరుపతి జిల్లా ఎస్పీ

### జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు., ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచి నేరాలు నియంత్రణ చేయాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ




**తిరుపతి జిల్లా :**ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్లో శ్రీ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏటీఎం సెంటర్ లో, నేరం జరిగే దానికి ఆస్కారమున ప్రదేశాల్లో కూడా తనిఖీలు చేపట్టారు. స్కూళ్లు మరియు కాలేజీలకు దగ్గరగా ఉన్నటువంటి షాపుల్లో మత్తుకు సంబంధించిన పదార్థాలు ఏమైనా అమ్ముతున్నారని తనిఖీలు నిర్వహించడం జరిగింది.తిరుపతిలోని ఎస్ వి యూనివర్సిటీ కి, కాలేజీలకు దగ్గర్లోని షాపుల్లో కూడా తనిఖీలు నిర్వహించడం జరిగినది. పుత్తూరు సబ్ డివిజన్ లో పుత్తూరు సిఐ శ్రీ.కే.వీ. యస్. నాయుడు ఆధ్వర్యంలో స్కూల్స్ కాలేజీ దగ్గర గల షాపుల్లో సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించడం జరిగింది నాగలాపురం పి.ఎస్, నారాయణవనం పి.ఎస్. వరదయ్యపాలెం పి. ఎస్, కె.వి బి. పురం పి.ఎస్, మరియు సత్యవేడు పి.ఎస్ పరిధిలో స్కూలు కాలేజీ దగ్గర ఉన్న షాపుల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో నాయుడుపేట పి.ఎస్ మరియు సూళ్లూరుపేట ఎస్ ఐ బ్రహ్మనాయుడు, స్కూల్లో కాలేజీలకు దగ్గర గల షాపులు యందు తనిఖీలు నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి రూరల్ పుల్ల రెడ్డి కండ్రిగ నందు సిఐ ఓపెన్ బూజింగ్ గురించి, రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం, సైబర్ దొంగతనాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# కొండపాక మండల రైతులకు తపాస్ పల్లి నీటిని విడుదల చేయాలి

### మర్పడగ, రాంపల్లి రైతుల తో కలిసి కలెక్టర్ వినతిపత్రం అందజేత



**కొండపాక :** కొండపాక మండలంలోని 11 గ్రామాల చెరువులకు తపాస్ పల్లి డీ4 కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని కోరుతూ మంగళవారం రోజు మర్పడగ, రాంపల్లి గ్రామాల రైతులు, తాజా మాజీ సర్పంచ్ లు, నాయకులతో కలిసి వెళ్లి సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం సభార్డినేట్ కు వినతిపత్రం అందజేసారు.బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వం లో, మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సూచన మేరకు కొండపాక మండల రైతులకు ఉపయోగపడే విధంగా 11 గ్రామాలలో చెరువులను ప్రతి సంవత్సరం నింపేవారని, దాంతో రైతులు వారి నాటు వేసుకొని పంటలు పండించుకొని ఆర్థికంగా నిలదుక్కుకున్నారని,కానీ నేడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నుండి రైతులను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. రైతులకు నీటి ఎద్దడిగా మారిందని ఇప్పుడు వెంటనే నీటిని విడుదల చేయకపోతే పంట పొలాలు ఎండిపోయే అవకాశమున్నదని రైతుల పక్షాన ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇరిగేషన్ అధికారులు వెంటనే తపాస్ పల్లి నుండి డీ4 కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో రైతులు దున్న సాయిలు, గిరాయిపల్లి యాదగిరి, నర్సింహారెడ్డి, కిష్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, కోల ఉపేందర్, కటికె బాలాజీ,వందలాది మంది రైతులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మ హత్య

**కొండపాక మండల్ :** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివ రాల ప్రకారం సికింద్రాబాద్ లో నివాసం ఉంటున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెంది న గట్ల శ్రీనివాస్(52) సోమవారం వెలికట్ట అడ్డ రోడ్డు సమీపంలో పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకోగా,స్టానికుల సహాయంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి అంబు లెన్స్ సహాయంతో తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించి నాడు. మృతిని కుమారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం జిల్లా :** జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 577 గ్రామ పంచాయతీలు, 5266 వార్డుల పరిధిలో మొత్తం 5284 పోలింగ్ కేంద్రాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రిసైడింగ్ అధికారి, ఓ.పి.ఓ. లతో పోలింగ్ బృందాలను 20 శాతం బఫర్ తో కలిపి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 6349 మంది పోలింగ్ అధికారులు, 7898 ఓ.పి.ఓ. లను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జెడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. నాగ పద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 11 :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ జీమ్ సందర్శించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజం లో, యువత ఆరోగ్యం పట్ల, ప్రత్యేక శ్రద్ధ వహించి ఆరోగ్యానికి కాపాడు కోవాలని, అలాగే యువత ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్, బాస రాజు, సంద్రుగు రాజు, కృష్ణ, అబ్దుల్ రాఫె, మొహమ్మద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# మాఘపౌర్ణమితో కుంభమేళాకు పెరగనున్న రద్దీ

**ప్రయాగరాజ్,ఫిబ్రవరి11):** మాఘ పూర్ణిమ.. కారణంగా కుంభమేళాకు మరింతగా భక్తులు పోటెత్తనున్నారు. ఇప్పటకే రోజుకు కోటిన్నర వరకు పుణ్యస్నానాలకు వస్తున్నారని అంచనా. ఈ నెల 12న మాఘపూర్ణిమ కారణంగా మరింత రద్దీ పెరగనుంది. ఇప్పటికే వందల కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హిందూ పురాణాల ప్రకారం ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున భగవంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల ఆర్థిక బాధలు తొలగి అష్టైశ్వర్యాల సిద్ధి కలుగుతుందని చెప్తారు. పౌర్ణమి నాడు బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం అర్పించడంఅ వసరమని అంటున్నారు. దీంతో త్రివేణి సంగమానికి భక్తులు పోటెత్తనున్నారు. స్నానానంతరం పూజా కైంకర్యాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ. వీలైతే ఏదైనా దేవాలయాన్ని సందర్శించడం వల్ల శుభం కలుగుతుంది. ఈ రోజున చేసే గంగా స్నానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. కానీ, ఇది అందరికీ సాధ్యపడకపోవచ్చు. కాబట్టి వీలైనవారు నదీ స్నానం చేసుకుని శివకేశవులను ఆరాధించుకోవచ్చు. మాఘ పౌర్ణమి రోజున మద్య మాంసాలకు దూరంగా ఉండాలి. ఎట్టిపరిస్థితుల్లో జీవహింస చేయరాదు. ఇనుప వస్తువులు, నల్లని బట్టలు, వెండి, పాలు, ఉప్పు, సూదులు, కత్తెరలు వంటి పదునైన వస్తువులు బయటకు ఇవ్వకూడదు. ఇలా చేయడం వల్ల శని, చంద్ర దోషాలు వస్తాయని చెప్తారు. వీలైతే వంటకాల్లో ఉల్లి, వెల్లుల్లిని తీసుకోకుండా ఉండాలి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జీవ పరిణామ సిద్ధాంత ఆవిష్కర్త - చార్లెస్ డార్విన్

**(12 ఫిబ్రవరి "చార్లెస్ డార్విన్ జయంతి" సందర్భంగా)**

ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిన అతి కొద్ది మంది మేటి శాస్త్రవేత్తల్లో చార్లెస్ రాబర్ట్ డార్విన్ ప్రముఖుడిగా గుర్తింపబడుతున్నాడు. ఇంగ్లాండ్‌లో 12 ఫిబ్రవరి 1809న ఒక సంపన్న కుటుంబంలో జన్మించి చార్లెస్ డార్విన్ అత్యంత ప్రధానమైన సహజ ప్రాణి ప్రపంచానికి చెందిన "జీవ పరిణామ సిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ ఎవోల్యూషన్)" ప్రతిపాదించి జీవ శాస్త్రవేత్తగా చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వైద్యుడైన తండ్రి చార్లెస్ డార్విన్‌ను ఎడిన్బర్గ్ యూనివర్శిటీలో చేర్పించి వైద్య శాస్త్రంలో ప్రవేశించాలని ఆశించినప్పటికీ ప్రకృతి ఒడిలో ఉన్న వైవిధ్యభరిత జీవ కోటి మనుగడకు సంబంధించిన అంశాల పట్ల ఆకర్షితుడై మెడిసిన్ కోర్సును వదిలి జీవుల సహజ జీవ పరిణామం పట్ల జీవ శాస్త్ర అధ్యయనం ప్రారంభించారు. 1831 లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పట్టా పొందిన చార్లెస్ డార్విన్ఐదేళ్ల పాటు భౌగోళిక నౌకాయాన బృందంలో నాచురలిస్ట్‌గా పాల్గొనడంతో జీవ వైవిధ్య సౌందర్యాలను ప్రత్యక్షంగా చూడడంలో తన జీవ పరిణామశాస్త్ర అధ్యయనాలు, ప్రతిపాదనలకు మూలస్తంభాలుగా నిలిచాయి.

**చార్లెస్ డార్విన్ ప్రధాన శాస్త్ర ప్రతిపాదనలు:** జీవ పరిణామ సిద్ధాంతానికి సంబంధించిన నేచురల్ సెలక్షన్ ఆధారంగా "ఆన్ దిఓరిజిన్ ఆఫ్ స్పీసీస్" అనే పరిశోధన పుస్తకాన్ని 1859లో ముద్రించి నాటి జీవశాస్త్ర సాంప్రదాయ ఆలోచనలకు విరుద్ధంగా తన అధ్యయనాల ఫలితాలను బయటి ప్రపంచానికి వివరించి విశ్వ శాస్త్ర వేత్తల దృష్టిని ఆకర్షించగలిగారు. 1871లో లింగ ఎంపిక సిద్ధాంతం (సెక్సువల్ సెలక్షన్ థియరీ)తో మానవ పరిణామానికి సంబంధించిన "ది డిసెంట్ ఆఫ్ మ్యాన్(మానవ సంతతి)" పుస్తకం ముద్రించారు. వీటికి తోడుగా వానపాముల "ఎర్త్ వర్మ్ స్టోన్" అనే పరిశోధనలు, ఫోటోట్రోపిజమ్ పరికరం, పీజియన్ ఫెన్సింగ్, బొటానికల్ పరిశోధనలు, కోరల్ రీఫ్ ఏర్పాటు, కంపారిటివ్ అనాటమీ (తులనాత్మక శరీర నిర్మాణ శాస్త్రం) లాంటి పలు అతి ముఖ్యమైన అంశాల ప్రతిపాదనలు చేశారు. జీవశాస్త్ర రంగంలో చిరస్థాయిగా నిలిచిన చార్లెస్ డార్విన్ తన 73వ ఏట 19 ఏప్రిల్ 1882న తుదిశ్వాస విడిచారు. సహజ శాస్త్రం ఆధారంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన "ఆన్ ది ఓరిజిన్ ఆఫ్ స్పీసీస్" పరిశోధన పుస్తకంతో ప్రపంచ ప్రశంసలు పొంది "జీవ పరిణామ పితామహుడు" అనే బిరుదును పొందారు. వినయం, ఓపెన్ మైండెడ్, ఇంట్రెవర్టెడ్, దయా గుణాల మేలుకలయిక అయిన చార్లెస్ డార్విన్ జీవితం నేటి పరిశోధకులకు, యువతకు దారి దీపం కావాలని కోరుకుందాం, మనం కూడా పరిణామం చెంది అద్భుత పరిశోధనలకు ఆజ్యం పోద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# పట్టభద్రుల అభ్యున్నతికి కృషి చేస్తా

**పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థి దయాల ఓంప్రసాద్**



గత 30 సంవత్సరాలుగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, తెలంగాణ గ్రాడ్యుయేషన్ ద్వారా ప్రజా సమస్యలపై పోరాడుతూ వస్తున్నానని, పోరాటాలు, ఉద్యమాలు తనకు కొత్త కాదని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది, బి.సి నాయకుడు, సైకాలజిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు, దయాల ఓంప్రసాద్ అన్నారు. తాను గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, నిరుద్యోగుల సమస్యల పట్ల తాను పోరాడటానికి ఎపుడూ ముందు ఉంటానని అన్నారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే, ప్రతి జిల్లాకు గ్రాడ్యుయేట్స్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని, గ్రాడ్యుయేట్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి, పట్టభద్రుల సమస్యలకు కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగ భృతి, ప్రమాదం బీమా, ఆరోగ్య బీమా కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు అందరూ తమవంతు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓం ప్రసాద్ పట్టభద్రులను అభ్యర్థించారు.

# రాజన్న ఆలయ అధికారులతో కలిసి పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను పరిశీలించిన వేములవాడ మున్సిపల్ కమిషనర్

**వేములవాడ :** రానున్న మహాశివరాత్రి జాతర నేప థ్యంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలను పరిసర ప్రాంతాలను వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్,ఆలయ డిఈ మైపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణ, ఏఈఓ అశోక్ లతో కలిసి మంగళవారం పరిశీలిం చారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. దేవాలయ సాని టేషన్ సిబ్బందికి వారు తగు సూచనలను చేశారు వారి వెంట సానిటేషన్ పర్యవేక్షకులు వారి నరసయ్య ,ఎంక్వైరీ ఆఫీస్ పరి వేక్షకులు శ్రీకాంతచారి, మరియు ఆలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.





# రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్



**విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేములవాడ :** రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌక ర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా?" అని విద్యార్థు లను రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్‌లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థిను లు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాటా్లడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సృజన, ఉపాద్యాయిను లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డప్పు చప్పులతో బద్ది పోచమ్మకు బోనాలు.. అమ్మవారి ఆలయంలో కొనసాగిన రద్దీ





**వేములవాడ :**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించు కున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారు జామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షించారు .

# పవిత్రమైన మహా కుంభామేళా జలాలతో రాజన్నకు అభిషేకం చేసిన భక్తుడు



**వేములవాడ :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహకుంభమేళ లో తీసుకువచ్చిన జలాలతో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఓ భక్తుడు అభిషేకం చేశాడు. మంచిర్యాలకు చెందిన పద్మ సందేశ్ గుప్తా అనే భక్తుడు కుంభమేళా త్రివేణి సంగమం నీటిని అలాగే మంచిర్యాల లోని గోదావరి నీటిని సేకరించి మంచిర్యాల నుండి వేములవాడకు పాదయాత్ర చేపట్టాడు. సుమారు 120 కిలోమీటర్లు నడిచి మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి అభిషేకం చేసినట్లు తెలిపాడు. లోక కళ్యాణార్థం ఈ క్రతవును నిర్వహించామని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

మహా కుంభమేళా నీటితో శివలింగం మరింత శక్తివంతంగా మారుతుందని వారు తెలిపారు. వారి వెంట తాటికొండ పవన్, సంతోష్ లు ఉన్నారు.

# గుండెపోటుతో పాఠశాలలో ఉపాధ్యాయుడు మృతి



**వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శివనగర్ లో గల జిల్లా పరిషత్ పాఠశాల లో క్రాఫ్ట్ ఉపాధ్యాయుని గాపనిచేస్తున్న బంధారపు నవీన్ మంగళవారం పాఠశాలలో గుండెపోటుతో మంగళవారం మరణించారు. ఆయన వయస్సు 31 సంవత్సరాలు. నవీన్ మృతి పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విచార వ్యక్తం చేశారు.

# అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంతం సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷–పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి.

# వైద్య విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**జిల్లా వైద్యాధికారి వెంకటరమణ**



**కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి11 :**మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది విధుల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని,చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ హెచ్చరించారు.మంగళవారం సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఫిర్యాదులు వస్తున్నాయని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు.నార్మల్ డెలివరీలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.సూపర్వైజర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లను తనిఖీలు చేయాలని సూచించారు మాత సంరక్షణ, మలేరియా,వ్యాధి నిరోధక టీకాలు, హెచ్ఐవి,టీబి తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ ను తొలగించి ఆయన స్థానంలో వెన్నంపల్లి సబ్ సెంటర్ వైద్యుడు కృష్ణారావును నియమించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, జిల్లా ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్,పిహెచ్ సి సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్

**బేకరి మధు ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఫైనల్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు, క్యాష్ ప్రైజ్ అందజేత**





**పెద్దపల్లి/ఓదెల, ఫిబ్రవరి 11:** ఓదెల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ టోర్న మెంట్ కు ఓదెల గ్రామ వాసి అయిన బేకరీ మధు స్పాన్సర్ కాగా వారి ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమానికి నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ భీష్మచారి, గోపతి మల్లయ్య, మడికొండ మహేందర్, భూసారపు మొండి, సిరిగిరి రాయి రాజారాం, మోటం మారయ్య, చీకటి తోట హనుమాన్ యూత్ టీం సభ్యులతోపాటు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వాహకులు మధు మాట్లాడుతూ యువత క్రీడలో రాణించాలని, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి వారు ఎంచుకున్న క్రీడల్లో రాణించి, ఊరికి మంచి పేరును తీసుకుని రావాలని కోరారు. క్రీడలు మనసు ఉల్లాసాన్ని,ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ఓదెల మండలం లోని లంబాడీ తండా టీం మరియు వీణవంక టీం తలపడగా లంబాడీ తండా విజేతగా కాగా, వీణవంక టీం రన్నర్ గా నిలిచాయి.గెలిచినా టీం లకు బహుమతి మరియు క్యాష్ ప్రైడ్ గా అందజేయడం జరిగింది.

# ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ



**కరీంనగర్/మానాకొండూర్, ఫిబ్రవరి 11 :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన మానకొండూర్ మండలం మద్దికుంట గ్రామానికి చెందిన నల్లగొండ అఖిల కుటుంబ సభ్యులను పరామర్శించి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. అఖిల మణణానికి దారితీసిన పరిస్థితుల గురించి కుటుంబ సభ్యలను అడిగి తెలుసుకన్నారు. చిన్నవయసులోనే ఆమె పరమపదించడంపై ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రరి ఓదెలు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ,పార్టీ నాయకులు బుర్ర శ్రీధర్, కెక్కెర్ల శ్రీనివాస్, హరీష్, రాజు, సతీష్, కూకట్ల బక్కయ్య, అచ్యుత్ పాల్గొన్నారు.

# స్వదేశీ మేళాలో ప్రారంభమైన ఉద్యోగ మహోత్సవ్...

**ఉద్యోగ స్టాల్స్ ను ప్రారంభించిన స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు...**

**జాబ్ మేళాకు భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ , యువకులు**

**కరీంనగర్**/స్వదేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం మంగళవారం రోజున కరీంనగర్ పట్టణం అంబే ద్కర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఇట్టి ఉద్యోగ మహోత్సవ్ ప్రోగ్రామ్స్ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు ప్రారంభిం చారు.110 కంపెనీలు, వివిధ సంస్థలు ఇక్కడ ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దాదాపు 6000 నిరుద్యోగ యువతీ యువకులు జాబ్స్ కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వదేశీ మేళ బాధ్యులు ముక్క హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళాను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది





పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను సంబంధించి ఇక్కడి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని,210కి పైగా స్టాల్స్ బుధ వారం నుండి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతయన్నారు. ఉద్యో గాల కల్పన కోసం 110 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు



చేశారని,దాదాపు 1000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం ఇక్కడ జరుగుతుం దన్నారు. స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి మాట్లాడు తూ స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున పది గంటల నుండి ఒంటిగంట వరకు పాలిటెక్నిక్, ఇంజనీ రింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా పిటిసి సూపరింటెంట్ శ్రీనివా స సుంకర, మాజీ డిఆర్డిఓ డైరెక్టర్ డాక్టర్ సతీష్ రెడ్డి,విజయా నంద్,ఇంద్రసేనారెడ్డి లాంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం వేళ ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు 6 నుండి 9.30 వరకు ఉంటాయని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, గంప వెంకట్,, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి ,రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులను త్వరగాపూర్తి చేయాలి:: రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**అవసరమైన మౌలిక వసతులు ఫర్నిచర్, ఇంటర్నెట్ టచ్ స్క్రీన్ లు ఏర్పాటు చేయాలి**

**ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్, సోలార్ పవర్ ప్యానెల్స్,సీసీ టీవీలు ఏర్పాటు చేయాలి**

**విద్యార్దులకు అవసరమగు న్యూస్ పేపర్స్, మ్యాగ్జిన్లు అందుబాటులో ఉంచాలి**

**జె.ఈ.ఈ, మెయిన్స్ వంటి పలు పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నాం**

**10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధన లక్ష్యంగా కార్యాచరణ**

**పీఎం శ్రీ పాఠశాలల పై సమీక్ష నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్**

**. వేములవాడ. :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా) కింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశిత అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పీఎం శ్రీ పాఠశాలల పై సంబంధిత అధికారులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



ఝ మాట్లాడుతూ, జిల్లాలో ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా పీఎం శ్రీ కింద మొత్తం 16 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని, వీటిలో నిర్దేశిత అభివృద్ధి పనులను అవసరమైన మౌలిక వసతులు ఫర్నిచర్, ఇంటర్నెట్ టచ్ స్క్రీన్ లు, శుదమైన తాగునీరు, కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ పరికరాలు, మేజర్ మైనర్, రిపేర్స్, స్మార్ట్ టీ.వి.లు, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్, సోలార్ పవర్ ప్యానెల్స్, సీసీ టీవీ కెమెరాలు, పుస్తకాలు మొదలగునవి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద పాఠశాలలకు వచ్చిన నిధులను ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని,చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అకాడమిక్ పరంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాబోయే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మన జిల్లా నుంచి మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని, పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారు తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను ఒకటికి రెండుసార్లు వారిచే పునరావృతం చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, 16 స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

**విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం**

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 11 :** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల





జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.పట్టభద్రుల సమస్యలపై పోరాడతా: నరేందర్ రెడ్డి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పాటుపడతానని,



సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల పాలనలో తీరని అన్యాయం తలపెట్టారని ఆయన విమర్శించారు.బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పవిత్రతను కాపాడుకునేందుకే సూచిక బోర్డు.. ఏర్పాటు చేశాం-గ్రామ ప్రజలు

**మతమార్పిడి పేరుతో ప్రజలకు మభ్యపెడితే కఠినమైన చర్యలు తప్పవు- హిందూ సంఘా నాయకులు వేముల సంతోష్**

**జగిత్యాల, ఫిబ్రవరి 11 :** జగిత్యాల గ్రామీణ మండల0 అంబారి పేట 300 సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతన మైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను కాపాడుకు నేందుకే దేవాలయం వద్ద సూచిక బోర్డును ఏర్పాటు చేశామని, ఏ మతాన్ని గానీ వ్యక్తులను గానీ కించపరచాలనే ఉద్దేశం మా గ్రామస్తులకు లేదని అంబారిపేట గ్రామస్తులు స్పష్టం చేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు అన్య మత ప్రచారం నిషేధం అంటూ సూచిక బోర్డు ఏర్పాటు చేయగా ఆ బోర్డును తీసివేయాలంటూ ఓ వ్యక్తి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆ సూచన బోర్డును తొలగించాలని గ్రామస్తులపై ఒత్తిడి చేయడంతో మంగళవారం మధ్యాహ్నం గ్రామస్తులందరూ అధికారుల చర్యలను ఖండించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ గంగాధర్ హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ గ్రామానికి కొంతమంది క్రిస్టియన్ మత ప్రచారకులు వచ్చి గ్రామానికి చెందిన మహిళలను మతం మారాలంటూ ఒత్తిడి తెచ్చారని, ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వారిని గ్రామం నుండి పంపివేశామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ పై ఓ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయడం జరిగిందన్నారు. పవిత్రమైన దేవాలయం కొండపై గుర్తుతెలియని వ్యక్తులు సిలువ గుర్తు ఏర్పాటు చేశారని, ఈ విషయంలో కూడా వివాదం చెలరేగిందని గుర్తు చేశారు. పవిత్రమైన ఆలయం వద్ద అన్యత ప్రచారం, అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదనే ఉద్దేశంతో తాము ముందస్తు జాగ్రత్త ఈ సూచిక బోర్డును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. గ్రామస్తుల మనోభావాలకు వ్యతిరేకంగా కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర మతస్తుల నుండి తమ గ్రామస్తులను, దేవాలయాన్ని, గ్రామాన్ని రక్షించుకోవడం తమ అందరి బాధ్యత అని ఈ విషయాన్ని అధికారులు సహకరించాలని కోరా రు. ఎవరైనా మతపరమైన ప్రచారం గానీ మతమార్పిడి పేరుతో ప్రజలకు మభ్యపెడితే కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హిందూ సంఘా నాయకులు వేముల సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హిందూ సంఘం నాయకులు అక్కడికి చేరుకొని వారికి సంఘీభావం తెలిపిన లింగంపేట శ్రీనివాస్, అంకార్ సుధాకర్, వేముల సంతోష్, జిట్టవేణి అరుణ్ కుమార్ గాజోజు సంతోష్, వారికి సంఘీభావం తెలిపారు.



## గుర్రంపోడు బిఎంఆర్ ట్రేడర్స్ నందు బిర్లా కంపెనీ హెూప్స్ పెయింట్ మీటింగ్ నిర్వహణ

**గుర్రంపోడు : ఫిబ్రవరి 11**
:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రంలోని బి ఎమ్ ఆర్ ట్రేడర్స్ నందు బిర్లా కంపెనీ వారి హెూప్స్ పెయింట్ వారి ఆధ్వర్యంలో పెయింటర్స్ మీటింగ్ నిర్వహించారు. బిఎ మ్ఆర్ ట్రేడర్స్ ప్రొప్రైటర్ బొడ్డుపల్లి జగదీష్ మాట్లాడుతూ గత ఐదు సంవ త్సరాల నుండి గుర్రంపోడు నందు పెయి ంట్స్,ఎలక్ట్రానిక్స్ నాణ్యమైన వస్తువులు అమ్ముతూ, ప్రజల్లో మంచి నమ్మకాన్ని ఏర్పరుచుకుని ఇప్పుడు మళ్లీ కొత్తగా హెూప్స్ పెయింట్స్ డీలర్ షిప్ తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయంలో పెయింటర్స్ అవగాహన కొరకు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిర్లా కంపెనీ సేల్ ఆఫీసర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ గా ఎద్దు రాహుల్ నియామకం

**వరంగల్ జిల్లా : వర్ధన్నపేట : ఫిబ్రవరి 11,** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ఎద్దు రాహుల్ సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ గా నియమితుల య్యారు. ఈ మేరకు సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్ చొరవతో రాష్ట్ర నియా మక ఇంచార్జ్ చందమల్ల సుధాకర్ మంగ ళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ మాట్లాడుతూ: ఎద్దు రాహుల్ విద్యార్థి దశనుండే విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నాడని, విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో చురుగ్గా పాల్గొంటున్నాడని, పలుమార్లు విద్యాశాఖ కార్యాలయంలో విద్యార్థులకు కావలసిన సమాచారాన్ని అందించడంలో ముందుంటున్నాడని, విద్యార్థులకు ఎదురయ్యే ప్రతి సమస్యకు తన గొంతు విప్పి అధికారులచే సమస్య పరిష్కారానికి



తోడ్పడుతున్నాడని ఇలాంటి యువకులు సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీలో ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ గా నియమితులైన ఎద్దు రాహుల్ మాట్లాడుతూ: సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీలో పనిచేయడం చాలా సంతోషమని, సహ చట్టాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తానని, మరి ముఖ్యంగా విద్యార్థుల సమస్యలను మరింత త్వరగా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని, ప్రైవేట్ విద్యాసంస్థలు పేద విద్యార్థులను అధిక ఫీజుల పేరుతో దోపిడీ చేస్తే సహించేది లేదని, త్వరలో అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు అవకాశాన్ని కల్పించిన సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర ప్రెసిడెంట్ శ్యాంప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్వకేట్ ప్రశాంత్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కర్ణాకర్, నియామక ఇంచార్జ్ సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ విద్యాసాగర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన ఆవిష్కరణలకు పారితోషికం జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**విద్యార్థులను అభినందించిన కళాశాల చైర్మన్ నాగరాజ్**

**కుప్పంబీ ఫిబ్రవరి,11 :**కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆవిష్కరించిన నూతన ప్రాజెక్టులకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ లో ఫిబ్రవరి 8న అగస్త్య ఇంటర్నేషనల్, శాంసంగ్ సంయుక్తంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన "అన్వేషణ 2025" ప్రాజెక్టుల పోటీలలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో చదివుతున్న బి.టెక్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ %ద% మెషిన్ లెర్నింగ్ విభాగంలో డా. లోగేష్ ఆద్వర్యంలో మూడవ సంవత్సరం చదువుతున్న



అబ్దుల్ తౌహిద్.ఎస్.కె, యం.అరుణ్ కుమార్ తయారు చేసిన ప్రాజెక్టు "బ్లేడ్ టెక్ ఇన్నోవేషన్" అనే అంశంపైన నాలుగవ బహుమతిగా 15,000 రూపాయల నగదును గెలుచుకున్నారు. అదేవిధంగా ప్రత్యేక ప్రోత్సాహక విభాగంలో పావన.వి, శోభ.ఎస్ వీరిచే తయారు చేయబడిన ప్రాజెక్టు "వేస్ట్ వర్త్" అనే అంశంపైన నాలుగవ బహుమతిగా 5,000 రూపాయల నగదును గెలుచుకున్నారు. రాష్ట్ర స్థాయిలో బహుమతులను పొందిన విద్యార్థులు ఈ నెల 18వ తేదిన బెంగళూరులో నిర్వహించబడే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హతను సాధించారు. కళాశాల చైర్మన్ బి.సి.నాగరాజ్, వైస్ చైర్మన్ డా.సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.భాస్కరన్, డా. కె. లోగేశ్, డా. జ్ఞానమూర్తి, ఎ.రవీంద్ర కుమార్ బహుమతులను పొందిన విద్యార్థులను అభినందించారు.

## బస్ సౌక్యర్యం కలిపించాలని

**ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం, బాబాపూర్ గ్రామస్తులు**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 11, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని రవీందర్ నగర్ నుండి బూరెపల్లి వరకు బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడు తున్నాము. ప్రభుత్వం ఫ్రీ బస్ సౌకర్యం కల్పించినప్పటినుండి




మాకు బస్ సౌకర్యం లేదని,విద్యార్థులు, పాఠశాలకు, కాలేజీ లకు వెళ్లాలంటే ఇబ్బందులుఅవుతుందని. బస్ సౌకర్యం కల్పించాలని కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆర్టీ సి డిపో మేనేజర్ కు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాగజ్ నగర్ వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని, ఆటోలు అధిక రేట్లు చార్జీలు వసూలు చేస్తున్నారని, దూర ప్రాంతాలకు వెళ్లాలంటే సామాన్యులకు, నిరుపేదలకు ఇక్కట్లు తప్పడం లేదని మేనేజర్ కు విన్నవించారు. వెంటనేసానుకూలంగా స్పందించి రవీందర్ నగర్ నుండి బూరెపల్లి గ్రామాల కు బస్ సౌకర్యం కల్పించి ఇబ్బందులు తొలగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ గౌడ్,వెంకటేష్, రామయ్య,శంకరయ్య,గుండారపు పోషయ్య, మధుకర్ రావుజీ, సాయి,రాజేష్, బాపు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణ రహదారా లేక ప్రమాదాల రహదారా

**ఖమ్మం:ఫిబ్రవరి 11,** ఖమ్మం నుంచి బోనకల్ వెళ్లే ప్రధాన రహదారి రోజురోజుకు రక్తమయం గా రోడ్లు మారుతున్నాయి. దీనికి గల కారణం ప్రధానంగా దాంసా లాపురం బ్రిడ్జి కారణమని తెలుస్తుంది. ఖమ్మం జిల్లా బోనకల్ ప్రాంతం వద్ద జరిగిన ట్రాక్టర్ ప్రమాదం మరవక ముందే, నిన్న ధంస్లాలాపురం బ్రిడ్జి పైన కారు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులలో గర్భిణీ మహిళ మృతి చెందిందిదీనికి గల కారణం వారధిపై ఎటువంటి స్పీడ్ బేకర్స్ గాని,రోడ్డు టర్నింగ్ సూచనలు చూపించే బోర్డులు గానీ, స్పీడ్ లిమిట్ బోర్డులు గాని, సీసీ కెమె రాలు గాని , ప్రమాద హెచ్చరికలు బోర్డులు గాని, నిర్మించలేదు. ఖమ్మం నుండి విజయవాడ వెళ్లే వాహనదారులకు తరచూ యాక్సిడెంట్లు కు గురవుతూ నిత్యం భయాందోళన చెందుతున్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో జరిగే యాక్సిడెంట్లు వారు దాదాపు 80% నుంచి 90 % శాతం మంది మృతి చెందుతున్నారు. మంగళవారం పందిళ్ళపల్లి శివాలయం వద్ద ఆటో మరియు ద్విచక్ర వాహనం డికొన్న సంఘటన జరిగింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి కాలు మరియు చేయి విరగడం,ఆటోలో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో



బయటపడ్డారు. ఈ ఘటనకు గల కారణం ద్విచక్ర వాహన వ్యక్తి మద్యం సేవించి అధిక స్పీడుతో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రధానంగా ఖమ్మం నుంచి బోనకల్ వెళ్లే ప్రధాన రహదారిపై స్పీడ్ లిమిట్ బోర్డులు గాని, ప్రమాద హెచ్చరికలు గాని, స్పీడ్ బేకర్లు గాని, నిర్వహించలేదు. పాఠశాల ప్రాంగణం యందు బోర్డులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. తరచూ ఈ ప్రమాదాలను చూస్తూ తమ పిల్లల్ని పాఠశాలకు పంపేందుకు కూడా భయాందోళనకు గురవుతున్నారు . ఈ సంఘటనలపై ప్రభుత్వం స్పందించి లైసెన్స్ లేని మైనర్లకు వాహనం ఇచ్చిన , అధిక స్పీడ్ తో వెళు న్న , మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఈ సంఘ టనలపై పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్న ప్రజలు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులకు కూడా మరో విన్నపం ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం చెప్పే సూచనలు పాటిస్తూ మన బాధ్యతలు మన వహించాలి. తరచూ జరుగుతున్న ప్రమాదాలలో మనం చూస్తూనే ఉన్నాం. ద్విచక్ర వాహనంపై వెళ్లే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలి. కార్ లో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు రోడ్లపై ప్రయాణించే సమయంలో తక్షణ జాగ్రత్తలు వహించాలి. మన జీవితం మనమే కాపాడుకోవాలి.

## సాలూరు గ్రామదేవత శ్యామలాంబ సిరిమాను చెట్టుకు పూజలు

**సాలూరు : ఫిబ్రవరి 11,**
14 ఏళ్ల తరువాత జరుగుతున్నసాలూరు గ్రామ దేవత శ్రీ శ్యామలాంబ పండగ నిమిత్తం మంగళవారం సిరిమాను చెట్టుకి ముహూర్తం. ఉదయం 12 గంటల 35 నిమిషాలకు ముహూర్తం ఈ కార్యక్రమానికి సాలూరు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చా రు. ఆర్ .సి .ఎం స్కూల్ వద్ద ఈ చెట్టుకి పూజలు చేశారు జై శ్యామలాంబ అంటూ భక్తపా రవశ్యం లో తేలి యాడారు. సాలూరు యువరాజు,ఉత్సవ కమిటీ చైర్మన్ అక్యాన అప్పారావు,కార్యదర్శి నిమ్మా ది చిట్టి,ఆలయ కమి టీ అధ్యక్షులు మండల ఈశ్వరరావు, కె.భీమరావు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్ పి ఎల్ టోర్నమెంట్ ఫైనల్ కు చేరిన గుర్రంపోడు క్రికెట్ టీం



**గుర్రంపోడు : ఫిబ్రవరి 11**
:నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటర్నేషనల్ రూల్స్ తో నిర్వహించినటువంటి ఎస్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో గుర్రంపోడు టీమ్ ఎలాంటి అంచనాలు లేకుండా, ఒక సాధారణమైన టీమ్ తో అడుగుపెట్టి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ,హేమ హేమీలని మట్టి కరిపిస్తూ,చాలా చక్కటి ప్రదర్శన చేసి మంగళవారం గుర్రంపోడు టీమ్ ఫైనల్ చేరింది. ఈ సందర్భంగా గుర్రంపోడ్ టీమ్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుండె జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలి :డాక్టర్ మినాక్షి

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 11,**సాలూరు టౌన్ లో ఏరియా ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సాలూరు ఏరియా ఆసుపత్రిలో 45 వేలు విలువగల స్టేమీ ఇంజక్షన్లు ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని గుండె దడ ఎడమ భుజం లాగడం, చాతిలో నొప్పి, ఆయాసం, స్పృహ కోల్పోవడం ప్రాథమిక చికిత్స చేశాక ఇంజక్షన్లు సాలూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని డాక్టర్ మీనాక్షమ్మ పేర్కొన్నారు.



## ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ కంచ ఏర్పాటు చేయాలంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన



**అనంతగిరి. ఫిబ్రవరి 11** మండల పరిధి లోని కొత్త గోల్డ్ తండ గ్రామ ంలో ఉన్న ప్రాథమిక పాఠశా లలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కంచే లేక ప్రమాద కరంగా మారిం ది. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విద్యా ర్థులకు ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంగన్వాడి అదేవిధంగా పాఠశాలలో చదువుకునే చిన్న పిల్లలు తెలిసి తెలియని వయసులో ఆటలాడుతూ అటువైపుగా వెళితే ప్రాణాపాయం పొంచి ఉంటుందని భయందోళనకు గురవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా అని ప్రజలు అంటున్నారు. ఏ నిమిషంలో అయినా ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నపటికీ విద్యుత్ శాఖ అధికారుల పట్టనట్టు ఉండడం పై ప్రజలు మండిపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ట్రాన్సపార్మర్ కు కంచెను ఏర్పాటు చెయ్యాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల

**-ముఖ్య అతిథులుగా హాజరైన నర్సంపేట ఆబకారి శాఖ సీఐ ఆర్.నరేష్ రెడ్డి, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**

**నర్సంపేట: 11 ఫిబ్రవరి**
వరంగల్ జిల్లా,నర్సంపేట మండలం, ద్వారకపేట, సర్వాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం సందర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై గౌడ సంఘం కమిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ద్వారకపేట, సర్వాపురం గ్రామాల్లోని గౌడ కులస్తులు, బంధువులతో కలిసి పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో సర్వాపురంలోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి తరలి వచ్చారు. అనంతరం బోనాలను గౌడ కులస్తుల ఆరాధ్య దేవత ఐన రేణుక ఎల్లమ్మకు ఆపదల నుంచి కాపాడమని, ఒడి బియ్యం, వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ: రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులకు ఉండాలని, వృత్తి నిర్వహించుకునే క్రమంలో గీత కార్మికులకు ప్రమాదాలకు గురికాకుండా కాపాడాలని రేణుక ఎల్లమ్మ తల్లిని కోరారు. అలాగే నర్సంపేట ఆబకారి శాఖ సీఐ ఆర్.నరేష్ రెడ్డి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, తడుక కొమురయ్య గౌడ్, గుండెబోయిన రమేష్ గౌడ్, కందుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, బూర్గు సాయి గౌడ్, బూర్గు చరణ్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, బూర్గు కట్టన్న గౌడ్, గోపగాని రాజు గౌడ్, మండ రవి గౌడ్, మేరుగు రమేష్ గౌడ్, బూర్గు సాంబయ్య గౌడ్, కందుకూరి ఎల్లా గౌడ్, మేరుగు కుమారస్వామి గౌడ్, బూర్గు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వామ్మో మొక్కజొన్న చేనులో కొండచిలువ

**-ధైర్యంగా కొండచిలువను పట్టుకొని అటవీ శాఖ అధికారులకు అందించిన యువకులు**



**చెన్నారావుపేట: 11 ఫిబ్రవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండ లంలోని కొండలు, గుట్టలు ఉన్న పలు గ్రామా లలో కొండచిలువలు ఉన్నట్లు సమా చారం. కానీ కేవలం వ్యవసాయ కూలీలు, రైతులు చూసి వదిలేసేవారు. తాజాగా మండలంలోని ఓ గ్రామంలో ఓ యువ రైతు ఆ కొండచిలువను చూసి గ్రామస్తులకు మరియు అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని అందించి అటవీ శాఖ అధికారులకు ఆ కొండచిలువను అందించారు. వివరాల్లోకి వెళితే చెన్నారావుపేట మండలంలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన సందీప్ అనే యువరైతు మంగళవారం తన వ్యవసాయ భూమిలోని మొక్కజొన్న చేనుకు పిండి చల్లడానికి వెళ్లగా చేనులో కొండచిలువ కనిపించింది. కొండచిలువను చూసిన సందీప్ భయానికి గురైన వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించాడు. గ్రామానికి చెందిన మరో కొందరి యువకుల సహకారంతో ప్రాణంతో ఉన్న కొండచిలువను పట్టుకొని గ్రామపంచాయతీ ఆవరణలో తీసుకువచ్చి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన అటవీశాఖ అధికారి సెక్షన్ ఆఫీసర్ సరిత తన సిబ్బంది సహకారంతో కొండచిలువను పట్టుకొని సమీప పాకాల అభయారణ్యంలో వదిలేసారు. ఈ ఘటనపై అటవీశాఖ అధికారి సెక్షన్ ఆఫీసర్ సరిత మాట్లాడుతూ: రైతులు మరియు వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనుల సమయంలో క్రూర మృగాలు లేదా వన్యప్రాణులు మీకు హాని కలిగించే విధంగా ఉంటే వాటికి హాని కలిగించకుండా వెంటనే అడవి శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలని తద్వారా అటవీ శాఖ అధికారులు వాటిని పట్టుకొని సమీపంలోని అభయారణ్యంలో వదిలేస్తారని, మరియు సమాచారాన్ని అందించి కొండచిలువకు ఇలాంటి హాని కలిగించకుండా ధైర్యంగా పట్టుకొని అటవీశాఖ అధికారులకు అప్పగించిన యువకులను అభినందించారు.

## తల్లిదండ్రులేని అనాధ ఆడబిడ్డలకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వివాహాలు చేయబడును



**హైదరాబాద్ : ఫిబ్రవరి 11,**
:తల్లి తండ్రిని కోల్పోయి అభాగ్యులైన అనాధ ఆడబిడ్డలకు, కుల మతాలకు అతీతంగా వారి యొక్క సాంప్రదాయ బద్ధంగా వారికి(18)సం వత్సరాలు నిండి ఉండి వారికి ఇష్టమైన వారితోనే వారి పెద్దల సమక్షంలో నిర్ణయించబడిన వివాహాలు మాత్రమే జరిపించబడును, వారి సొంత తల్లిదండ్రులు ఉంటే వారి వివాహం ఎలా జరిపించబడునొ అలాగే వారి వివాహం అంత వైభోగంగా జరిపిస్తామని అన్ని తామే అయ్యి పుస్తె మట్టలు, బోలు, బీరువా, కూలర్, మిగతా సామాను మరియు భోజనాలు, అన్ని మేమే చూసుకుంటామని సొంత అన్నలాగా కాళ్లు కడిగి కన్య దానం చేస్తామని, ఈ నూతన వధూవరులకు వచ్చే ఏప్రిల్ నెలలో వివాహం జరిపిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు తెలియజేశారు, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎవరైనా ఉంటే ఈ ఫోన్ నెంబర్ కు :93910757 67 ల8185036527లఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. ముఖ్య గమనిక :తల్లి, తండ్రి లేని అనాధ ఆడబిడ్డలకు మాత్రమే ఈ అవకాశం,

# 13 పరుగులు.. 50వ సెంచరీ.. భారీ రికార్డులపై రోహిత్ గురి



కెరీర్ ప్రారంభంలో మిడిలార్డర్ లో దిగి.. పరుగులు చేయలేక ఇబ్బంది పడి.. ఓపెనర్ గా దిగాక వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరమే రాని క్రికెటర్ టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ. కొంత కాలంగా ఫామ్ పై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న అతడు కటక్ లో ఇంగ్లండ్ తో రెండో వన్డేలో సూపర్ సెంచరీ బాది ఫామ్ లోకి వచ్చాడు. దీంతోపాటు మరికొన్ని పరుగులు చేసి ఉంటే అతడు అరుదైన రికార్డులను అందుకునేవాడే. అయితే, బుధవారం అహ్మదాబాద్ లో జరగబోయే మూడో వన్డేలో మాత్రం రోహిత్ సూపర్ హిట్ మ్యాన్ గా నిలవడం ఖాయం.రోహిత్ ప్రస్తుతం వన్డేల్లో 259 ఇన్నింగ్స్‌ల్లో 10,987 పరుగుల మీద ఉన్నాడు. అంటే.. మరొక్క మరో 13 పరుగులు చేస్తే 11 వేల పరుగులు మైలురాయిని చేరతాడు. అంతేకాదు.. అత్యంత వేగంగా 11 వేల పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రికార్డులకెక్కుతాడు.బ్యాటింగ్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, రికీ పాం టింగ్, సౌరబ్ గంగూలీ, జాక్వెస్ కలిస్ కంటే కూడా రోహిత్ తక్కువ మ్యాచ్ లలోనే 11 వేల పరుగులు పూర్తి చేశాడు. టీ మ్ మేట్ విరాట్ కోహ్లి మాత్రమే రోహిత్ కంటే ముందున్నాడు. కోహ్లి 222 ఇన్నింగ్స్ లలోనే 11వేల పరుగులు సాధించాడు.ఇంగ్లండ్ తో రెండో వన్డేలో చేసిన సెంచరీ (119బీ 90 బంతుల్లో) రోహిత్ వన్డే కెరీర్ లో32వది. మొత్తమ్మీద అంతర్జాతీయ క్రికెట్ లో 49వది. మరో సెంచరీ చేస్తే సచిన్ (100), విరాట్ (81) తర్వాత 50 సెంచరీలు చేసిన మూడో భారత ఆటగాడు అవుతాడు. రోహిత్ టి20ల్లో రికార్డు స్థాయిలో 5 సెంచరీలు కొట్టిన సంగతి తెలిసిందే.కోహ్లీతో పాటు సచిన్ (276 ఇన్నింగ్స్‌ల్లో), పాంటింగ్ (ఆస్ట్రేలియా) – 286 ఇన్నింగ్స్‌ల్లో, సౌరభ్ గంగూలీ (భారత్) – 288 ఇన్నింగ్స్‌ల్లో కలిస్ (దక్షిణాఫ్రికా) 293 ఇన్నింగ్స్‌ల్లో, కుమార సంగక్కర (శ్రీలంక) 318 ఇన్నింగ్స్‌ల్లో, ఇంజామామ్ ఉల్ హక్ (పాకిస్థాన్) – 324 ఇన్నింగ్స్‌ల్లో, సనత్ జయసూర్య (శ్రీలంక) –354 ఇన్నింగ్స్‌ల్లో , మహేల జయవర్ధెనె (శ్రీలంక) – 368 ఇన్నింగ్స్‌ల్లో 11 వేల పరుగుల మైలురాయిని అందుకున్నారు.

# చేతులు మారనున్న ఐపీఎల్ ఫ్రాంచైజీ.. భారతీయ కంపెనీకే పగ్గాలు

ఆడింది మూడు సీజన్లు.. ఇందులో తొలి సీజన్ లోనే విజేతగా ఆవిర్భావం.. రెండో సీజన్ లో త్రుటిలో టైటిల్ లాస్.. మూడో సీజన్ లో కెప్టెన్ మార్పుతో కాస్త ఇబ్బంది పడి వెనుకంజ.. ఇదీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆ ఫ్రాంచైజీ ప్రస్థానం.




ఆడింది మూడు సీజన్లు.. ఇందులో తొలి సీజన్ లోనే విజేతగా ఆవిర్భావం.. రెండో సీజన్ లో త్రుటిలో టైటిల్ లాస్.. మూడో సీజన్ లో కెప్టెన్ మార్పుతో కాస్త ఇబ్బంది పడి వెనుకంజ.. ఇదీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆ ఫ్రాంచైజీ ప్రస్థానం. మరొక్క 40 రోజుల్లో టోర్నీ 18వ ఎడిషన్ ప్రారంభం కానుండగా అనూహ్యంగా ఫ్రాంచైజీ చైతులు మారింది.ఐపీఎల్ లో మూడే సీజన్లు ఆడినా.. గుజరాత్ టైటాన్స్ (జీటీ) మంచి జట్టుగా గుర్తింపు పొందింది. పోలిక అనవసరం కానీ.. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ కంటే మెరుగైన టీమ్ గుజరాత్ టైటాన్స్. 2022 సీజన్ లో అడుగుపెట్టిన మొదటి ఏడాదే విజేతగా నిలిచింది. 2023లో రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఈ రెండుసార్లు టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యానే కెప్టెన్. 2024లో మాత్రం గుజరాత్ టైటాన్స్ ప్రయాణం ఒడిదొడుకులతో సాగింది.మినీ వేలంలో హార్దిక్ ను తన పాత ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ తీసేసుకోవడంతో గుజరాత్ మీద దెబ్బపడింది. హార్దిక్ దూరం కావడంతో జీటీ పగ్గాలను యువ బ్యాట్స్ మన్ శుబ్ మన్ గిల్ కు అప్పగించారు. అయితే, హార్దిక్ వంటి ఆల్ రౌండర్ స్థానాన్ని భర్తీ చేసేవారు లేక జట్టులో సమతుల్యం లోపించింది. దీని ప్రభావం జట్టు విజయాలపై పడింది.వచ్చే నెల 14 నుంచి మొదలుకానున్న ఐపీఎల్ కొత్త సీజన్ కు ముందే గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ ఓనర్ షిప్ మారనుంది.ప్రస్తుతం లగ్జెంబర్గ్ కు చెందిన సీవీసీ క్యాపిటల్ పార్ట్ నర్స్ ఆధీనంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ను టొరెంట్ గ్రూప్ దక్కించుకోనుంది. 67 శాతం వాటాను కొనుగోలు చేయనుంది. టొరెంట్ గ్రూప్ గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భారతీయ సంస్థనే కావడం విశేషం. దీనిని ఉత్తమ్ భాయ్ నాథ్ లాల్ మెహతా స్థాపించారు. ఆయన కుమారులు సుధీర్, సమీర్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. గ్యాస్, ఫార్మాస్యూటికల్స్, విద్యుత్తు రంగ వ్యాపారాల్లో ఉన్న టొరెంట్ గ్రూప్ కు నిరుడు సెప్టెంబరు నాటికే 25 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉంది.

# కొత్త ఓనర్ చేతికి గుజరాత్ టైటాన్స్.. ఇక అతడిదే హవా

ఐపీఎల్ కొత్త సీజన్‌కు సమయం దగ్గర పడుతోంది. మెగా లీగ్ షెడ్యూల్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చాంపియన్స్ ట్రోఫీ ముగిశాక అందరి ఫోకస్ ఐపీఎల్ వైపు మళ్లనుంది. అయితే లీగ్ ఆరంభానికి ముందు బిగ్ న్యూస్ వైరల్ అవుతోంది. పాపులర్ టీమ్స్‌లో ఒకటైన గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం మారిందని తెలుస్తోంది. మన దేశంలో బడా కంపెనీల్లో ఒకటైన టొరెంట్ గ్రూప్ జీటీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేయనుందని సమాచారం. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇప్పుడు చూద్దాం..వాటా ఎంత?గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీలో దాదాపుగా 67 శాతం వాటాను కొనుగోలు చేయనుందట టొరెంట్ గ్రూప్. ఈ మేరకు జీటీకి అసలు ఓనర్స్ అయిన సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్ నుంచి వాటాను కొనుగోలు చేయనుందట టొరెంట్ గ్రూప్. లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ నుంచి ఈ విషయంపై ఫైనల్ అప్రూవల్ కోసం ఎదురు చూస్తున్నారట. గవర్నింగ్ కౌన్సిల్ ఓకే చెప్పాకే టొరెంట్ గ్రూప్ వాటాపై స్పష్టత రానుందని సమాచారం. ఐపీఎల్-2025 ఆరంభానికి ముందే వాటాల మార్పు వ్యవహారం ఓ కొలిక్కి రానుందని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.కోచ్‌దే పెత్తనం!ఐపీఎల్ కొత్త సీజన్ నుంచి గుజరాత్ టైటాన్స్‌లో టొరెంట్ గ్రూప్ హవా నడవనుందని తెలుస్తోంది. కొత్త ఓనర్స్ రాకతో జట్టుపై హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పెత్తనం మరింత పెరగనుందని సమాచారం. గత యజమానులకు నెహ్రాకు మధ్య విభేదాలు ఉన్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఐపీఎల్-2025కి ఆయన వేరే టీమ్‌కు మారతాడని కూడా వినిపించింది. అయితే మొత్తానికి అందులోనే కొనసాగుతున్నాడు నెహ్రా.




ఇప్పుడు కొత్త ఓనర్స్ రాకతో టీమ్ వ్యవహారాలు మొత్తం హెడ్ కోచ్ చూసుకుంటారని తెలుస్తోంది.

# ప్లేయింగ్ 11లోకి ఇద్దరు మాస్ బ్యాటర్లు.. ఇంగ్లండ్‌కు దబిడిదిబిడే



చాంపియన్స్ ట్రోఫీకి ముందు మరో బిగ్ ఫైట్‌కు సిద్ధమవుతోంది టీమిండియా. ఇంగ్లండ్‌తో ఆఖరి వన్డేకు రెడీ అవుతోంది రోహిత్ సేన. ఫిబ్రవరి 12న జరిగే ఈ మ్యాచ్‌కు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. మూడు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే 2-0తో సొంతం చేసుకుంది భారత్. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే ఆఖరి మ్యాచ్ కావడంతో ఇక్కడ గెలిచి ఆ టోర్నమెంట్‌కు మరింత కాన్ఫిడెంట్‌గా వెళ్లాలని చూస్తోంది మెన్ ఇన్ బ్లూ. ఈ నేపథ్యంలో మన జట్టు ప్లేయింగ్ 11 ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం.బరిలోకి దిగితే విధ్వంసమే!టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో సంచలన మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే ఆఖరి మ్యాచ్ కావడంతో ఇక్కడ ప్రయోగాలు చేయాలని భారత టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట. కుర్ర బ్యాటర్లు యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవాలని అనుకుంటోందట. ఒకవేళ అదే జరిగితే ఇంగ్లండ్‌కు దబిడిదిబిడి ఖాయమేనని చెప్పొచ్చు.

# రూ.10 లక్షల కోట్ల సంపద అవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు కుప్పకూలాయి. భారీ నష్టాలను చవిచూశాయి. వాణిజ్య యుద్ధ భయాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను దెబ్బతీశాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. షాంఘై, జపాన్, థాయ్‌లాండ్, ఇండోనేషియా స్టాక్ మార్కెట్లు సైతం నష్టాలను చవిచూశాయి. భారత స్టాక్ మార్కెట్ సూచీలూ డౌన్ అయ్యాయి. ఒకానొక దశలో బీఎస్ఈ సెన్సెక్స్ 1000కిపైగా పాయింట్లు నష్టపోయింది.చివరకు 1018.20 పాయింట్ల నష్టంతో 76,293.60 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ తప్ప మిగతా షేర్లన్నీ నష్టపోయాయి. ఇందులో ఎక్కువగా నష్టపోయిన బ్లూ చిప్ కంపెనీల్లో పవర్ గ్రిడ్, జొమాటో, టాటా మోటార్స్, అల్ట్రా టెక్ సిమెంట్, బజాజ్ ఫిన్ సర్వ్, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్ ఉన్నాయి. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.10 లక్షల కోట్లు ఆవిరై రూ.408 లక్షల కోట్లకు చేరింది.వాహన రంగ షేర్లపై ట్రంప్ ప్రభావంఎన్ఎస్ఈ నిఫ్టీ 309.80 పాయింట్లు నష్టపోయి 23,071.80 వద్ద ముగిసింది. నిఫ్టీ ఒకానొక దశలో 23వేల పాయింట్ల దిగువకు చేరింది. స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లలోనూ అమ్మకాలు భారీగా జరిగాయి. వాహనాల తయారీకి స్టీల్, అల్యూమినియం తప్పక అవసరం. వాటి దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో వాహన రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.లాభపడిన షేర్లు : అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1.56 శాతం), గ్రాసిమ్ (0.83 శాతం), ట్రెంట్ (0.46 శాతం), హిండాల్కో (0.11 శాతం), భారతీ ఎయిర్‌టెల్ (0.10 శాతం). లాభపడిన ఇతర కంపెనీల్లో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, మారుతీ, ఐటీసీ ఉన్నాయి.
నష్టపోయిన షేర్లు : ఐచర్ మోటార్స్ (6.67 శాతం), అపోలో హాస్పిటల్ (6.55 శాతం), శ్రీరాం ఫైనాన్స్ ( 3.71 శాతం), కోల్ ఇండియా ( 3.04 శాతం), హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ (2.99 శాతం), భారత్ ఎలక్ట్రానిక్స్ (2.93 శాతం)ఇక అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ 60 పైసలు మేర బలపడి రూ. 86.85కి చేరుకుంది.

# రోహిత్ వాళ్లతో జాగ్రత్త.. టీమిండియా మాజీ కోచ్ సజెషన్



టీమిండియా ఇప్పుడు ఇంగ్లండ్‌తో ఆడుతూ బిజీగా ఉంది. ఆ టీమ్‌తో టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకున్న భారత్.. ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఇదే ఊపులో త్వరలో ఆరంభం కానున్న చాంపియన్స్ ట్రోఫీలోనూ దుమ్మురేపాలని భావిస్తోంది. గతేడాది పొట్టి ప్రపంచ కప్ పట్టేశాం.. ఈసారి వన్డే వరల్డ్ కప్‌ను సొంతం చేసుకోవాలని రోహిత్ సేన పట్టుదలతో ఉంది. ఈ తరుణంలో హిట్‌మ్యాన్‌కు టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక సూచన చేశాడు. అదేంటో ఇప్పుడు చూద్దాం..బీ కేర్‌ఫుల్!చాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో పాటు బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘానిస్థాన్ కూడా పాల్గొంటున్నాయి. టీమిండియా, ఆసీస్, ఇంగ్లండ్, కివీస్, ప్రొటీస్ ఫేవరెట్లుగా బరిలోకి దిగుతున్నాయి. అయితే రవిశాస్త్రి మాత్రం పాకిస్థాన్ టీమ్ చాలా డేంజరస్ అని అంటున్నాడు. ఆ జట్టుతో భారత్ జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నాడు. మెగా ట్రోఫీకి ఆతిథ్యం ఇస్తున్న దాయాదిని అస్సలు తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరిస్తున్నాడు. రవిశాస్త్రి ఇంకా ఏం అన్నాడో ఇప్పుడు చూద్దాం..మరింత డేంజర్!‘గత ఆరేడు నెలలుగా పాకిస్థాన్ జట్టు వన్డేల్లో అద్భుతంగా ఆడుతూ వస్తోంది. సౌతాఫ్రికాలోనూ బాగా పెర్ఫార్మ్ చేసింది. గాయం కారణంగా ఓపెనర్ సయీమ్ అయూబ్ అందుబాటులో లేడు. అయినా సొంతగడ్డ మీద పాక్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. అది కచ్చితంగా డేంజరస్ టీమే. అనుకూల పరిస్థితుల మధ్య ఆ జట్టు సెమీఫైనల్‌కు అలవోకగా చేరుకుంటుందని భావిస్తున్నా. అక్కడి నుంచి ఏం జరిగేది అంచనా వేయడం కష్టం. సెమీస్‌లో ఎవరైనా గెలవొచ్చు. అయితే నాకౌట్‌కు క్వాలిఫై అయితే మాత్రం పాక్ మరింత ప్రమాదకర జట్టుగా మారుతుంది’ అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. కాగా, మెగా టోర్నీలో భారత్ ఉన్న గ్రూప్‌లోనే పాక్ కూడా ఉంది. ఫిబ్రవరి 23వ తేదీన రోహిత్ సేన దాయాదితో తలపడనుంది.

# కివీస్ లెజెండ్ ఊచకోత.. 49 బంతుల్లో 160 రన్స్.. ఇదేం బాదుడు సామి



న్యూజిలాండ్ లెజెండ్ మార్టిన్ గప్టిల్ సంచలన ఇన్నింగ్స్‌తో మరోసారి అంతా తన గురించి మాట్లాడుకునేలా చేశాడు. 3 ఏళ్ల కిందే ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి సన్యాసం తీసుకున్న ఈ పించ్ హిట్టర్.. లెజెండ్ 90 లీగ్‌తో మరోమారు వార్తల్లో నిలిచాడు. ఛత్తీస్‌గఢ్ వారియర్స్ తరఫున బరిలోకి దిగిన గప్టిల్.. బిగ్ బాయ్స్ ఉనికరీతో జరిగిన మ్యాచ్‌లో 49 బంతుల్లో ఏకంగా 160 పరుగులు బాదాడు. 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీని చేరుకున్న కివీస్ మాజీ స్టార్.. ఆ తర్వాత 28 బంతుల్లో ఏకంగా 110 పరుగులు బాదాడు.ఇషాన్ మల్హోత్రా వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో 29 పరుగులు పిండుకున్నాడు గప్టిల్. 34 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకున్న విధ్వ ంసక బ్యాటర్.. తర్వాతి 13 బంతుల్లో మరో 50 పరుగులు బాదేశాడు. లెజెండ్ 90 లీగ్‌లో గప్టిల్‌కు ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు కావడం గమనార్హం. ఈ ఇన్నింగ్స్‌లో 12 బౌండరీలతో పాటు ఏకంగా 16 సిక్సులు బాదాడతను. అతడి స్ట్రైక్ రేట్ 326.53గా ఉండటం విశేషం. మరో ఎండ్‌లో రిషి ధవన్ 42 బంతుల్లో 76 పరుగుల నాక్‌తో గప్టిల్‌కు మంచి సహకారం అం దించాడు. వీళ్లిద్దరూ కలిసి 15 ఓవర్లలో 240 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఆ తర్వా త చేజింగ్‌కు దిగిన బిగ్ బాయ్స్ ఉనికరి జట్టు ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 151 పరుగులు మా త్రమే చేయగలిగింది. కాగా, గప్టిల్ బ్యాటింగ్ చూసిన నెటిజన్స్.. రిటైర్మెంట్ తర్వాత కూడా ఈ రేంజ్‌లో చెలరేగి ఆడటం మామూలు విషయం కాదని.. నువ్వు గ్రేట్ బాస్ అని మెచ్చుకుంటున్నారు.

# నేనేం చేయాలో నాకు తెలుసు.. వాళ్లకు ఇచ్చిపడేసిన రోహిత్




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌ను అందుకున్నాడు. మెరుపు సెంచరీతో తన బ్యాట్ పవర్ ఏమాత్రం తగ్గలేదని నిరూపిం చుకు న్నాడు. రెండో వన్డేలో ఇంగ్లండ్ బౌలర్లను పిచ్చ కొట్టుడు కొట్టాడు. ఏకంగా 7 సిక్సులు బాది మీసం మెలేశాడు. గత కొన్నాళ్లుగా అటు బ్యాటింగ్‌లో ఫెయిల్ అవుతుండటంతో ఇటు సార థ్యం మీదా ప్రభావం పడింది. సరైన సమ యానికి సరైన నిర్ణయాలు తీసుకోలేక ఇబ్బం దులు పడ్డాడు. ఎట్టకేలకు చిరస్మరణీయ శత కంతో తిరిగి గాడిన పడ్డాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# తారక్ పిచ్చెక్కించాడు.. విజయ్ దేవరకొండ

12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే.సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ '%శ%' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్





అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు.

ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# దీన్ని సినిమా అంటారా..? ప్రభాస్ మూవీపై ఆ నటుడు సంచలన వ్యాఖ్యలు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, బాలీవుడ్ డైరెక్టర్ ఓమ్ రావత్ కాంబోలో వచ్చిన చిత్రం'ఆదిపురుష్'. దాదాపు రూ. 500 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీ తెరకెక్కింది. ఎన్నో అంచనాల మధ్య రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవి చూసింది. ప్రపంచవ్యాప్తంగా రూ. 390 కోట్లు వసూళ్లు మాత్రమే రాబట్టి ఇండియన్ సినిమా చరిత్రలో అతిపెద్ద ఫ్లాఫ్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రంలో ప్రభాస్ శ్రీరాముడిగా నటించగా, బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ సీతగా, బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ రావణుడి పాత్రల్లో మెరిశారు. అయితే 2023లో రిలీజైన ఈ సినిమా పరాజయంతో దర్శకుడు ఓమ్ రావత్.. ఇప్పటివరకూ తన తదుపరి ప్రాజెక్ట్ ను ప్రకటించలేదు.

2023లో భారీ స్థాయిలో రిలీజ్ అయిన ఈ మూవీకి మొదటి ఆట నుంచే నెగెటివ్ టాక్ వచ్చింది. సినిమా డైలాగ్స్, కాస్ట్యూమ్స్, యాక్టర్స్ నటన, విజువల్ ఎఫెక్ట్స్ పై ప్రేక్షకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఈ మూవీకి ప్రేక్షకుల ఆదరణ దక్కలేదు. ఈ క్రమంలో బాలీవుడ్ సీనియర్ యాక్టర్ అశుతోష్ రాణా 'ఆదిపురుష్' సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా ఫెయిల్ కావడానికి గల కారణాలు ఏంటని యాంకర్ ప్రశ్నించగా ఆయన సమాధానం ఇచ్చారు. " ఓ హీరో లార్జర్ ధాన్ లైఫ్ క్యారెక్టర్ చేస్తున్నప్పుడు తెలుసుకోవాలి.

# చిరు కోసం వెనక్కి తగ్గిన అరవింద్

కొన్ని రోజుల క్రితం వరకు మెగా, అల్లు కుటుంబాల మధ్య పచ్చ గడ్డి వేస్తే.. భగ్గుమనే పరిస్థితి ఉందని లోకం భావించింది. అయితే తాజాగా నెలకొంటున్న పరిస్థితులు చూస్తే అన్ని చక్కదిద్దుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆదివారం జరిగిన 'లైలా' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో 'పుష్ప 2' సక్సెస్ ని చూసి గర్వపడుతున్న అని చిరు చెప్పగా.. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ.. చరణ్ నా కొడుకు లాంటి వాడు, నా ఏకైక మేనల్లుడు అంటూ మెగాభిమానులకు క్షమాపణలు తెలిపాడు. తాజాగా మరోసారి కూడా ఇలాంటి ఘటనే జరిగింది.బ్రహ్మానందం, రాజా గౌతమ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో నటిస్తున్న 'బ్రహ్మ ఆనందం' సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచారు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి చీఫ్ గెస్ట్



గా హాజరు కానున్నాడు. అయితే ఇదే సమయంలో అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'తండేల్' సినిమా సక్సెస్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. దీనికి అక్కినేని నాగార్జున చీఫ్ గెస్ట్ గా హాజరు కానున్నాడు. ఈ రెండు ఈవెంట్లు క్లాష్ అవుతున్న నేపథ్యంలో.. అల్లు అరవింద్ ఒక అడుగు వెనక్కి వేశారు. 'తండేల్' సినిమా సక్సెస్ ఈవెంట్ ను ఒక గంట ముందుకు జరపాలని టీమ్ ని ఆదేశించారు. దీంతో మెగా, అల్లు మధ్యలో పోటీ ఏర్పడుతుంది అని భావించిన వాళ్ళు కంగుతింటున్నారు.విచారణకు ఆదేశంమరోవైపు 'తండేల్' సినిమా విడుదలైన కొన్ని గంటల్లోనే పైరసీ బారిన పడింది. రెండో రోజున ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో దీన్ని ప్రదర్శించడం చర్చనీయాంశమైంది. దీనిపై నిర్మాత బన్నీ వాసు స్పందించారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు.

# విడాకుల బాట పట్టిన స్టార్ హీరో, హీరోయిన్..? నెల రోజులకే



ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అందులోనూ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడు ఏ సెలబ్రిటీలు విడాకలు గురించి ప్రకటిస్తారో తెలియని పరిస్థితి. సినిమా షూటింగ్ సమయంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం , ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకోలేక , కలిసి ఉండలేక విడాకుల బాట పడుతున్నారు. చాలామంది సెలబ్రిటీల జీవితాలు ఇలాగే ఉన్నాయి. భాషతో సంబంధం లేకుండా సెలబ్రిటీలు చాలామంది విడాకులు తీసుకుంటున్నారు.తాజాగా ఓ హీరోయిన్ తన భార్యకు విడాకులు ఇవ్వడానికి రెడీ అయిందనే ప్రచారం జరుగుతోంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్. కరీనా తన భర్త సైఫ్ అలీ ఖాన్‌కు విడాకుల ఇవ్వబోతుందంటూ బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. 2012లో ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఇద్దరు పిల్లలు తైమూర్, జహంగీర్ అలీ ఖాన్ ఉన్నారు. కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్ విడిపోతున్నారంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది.కరీనా కపూర్‌తో ప్రేమలో ఉన్న సమయంలో సైఫ్ అలీ ఖాన్ తన చేతిపై ఆమె పేరును టాటూగా వేయించుకున్నాడు.అయితే ఆ టాటూను తొలగించడంతో సైఫ్ అలీ ఖాన్ కరీనా కపూర్‌కు విడాకులు ఇవ్వబోతున్నారనే రూమర్స్ తెర మీదకు వచ్చాయి. కరీనా కపూర్ స్థానంలో ఉన్న త్రిశూలం ఆకారంలో కొత్తగా ఓ టాటూను వేయించుకున్నట్లు కొన్ని ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. దీంతో ఈ విడాకుల వార్తలకు బలం చేకూరినట్లు అయింది. అయితే ఈ జంట తమ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకుంది. దీంతో కరీనా కపూర్, సైఫ్ అలీ ఖాన్ విడాకుల వార్త కేవలం పుకార్లే అని తేలిపోయాయి.

# చనిపోయే ముందు హీరోకు కోట్ల ఆస్తి రాసిచ్చిన వీరాభిమాని..



హీరోలకు అభిమానులను చూశాం, వీరాభిమానులం చూశాం. హీరోల కోసం ఎక్స్‌ట్రీమ్ గా వెళ్తూ.. టాటూలు పొడిపించుకోవడం, ఫ్యాన్ వార్స్ చేయడం, కొట్లాటలు చేయడం, బూతులు తిట్టుకోవడం ఇలాంటివి ఎన్నో చూశాం. కానీ ఒక హీరో అభిమాని ఏకంగా కొన్ని కోట్ల విలువైన తన ఆస్తిని స్టార్ హీరో పేరు మీద రాసిచ్చి చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. సదురు హీరో చలించిపోయాడు. ఇంతకు ఏం జరిగిందంటే..ముంబైకు చెందిన నిషా పాటిల్ కు నటుడు సంజయ్ దత్ అంటే పిచ్చి అభిమానం. చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తూ పెరిగింది. నామ్ నుంచి ఖల్ నాయక్ దాకా, సంజు నుంచి కెజీఎఫ్ 2 దాకా ప్రతి చిత్రాన్ని కొన్ని వందల సార్లు చూసింది. లెక్కలేనంత డబ్బు టికెట్లకే పెట్టింది. అయితే ఇటీవల నిషా పాటిల్ కన్నుమూసింది. ఆమె వయసు 62 సంవత్సరాలు. కన్నుమూసే నాటికి సుమారు 72 కోట్ల రూపాయల ఆస్తి నిషా పేరిట ఉంది. కాగా, అదంతా సంజయ్ దత్‌కు రాసేసి వెళ్లిపోవడం కుటుంబ సభ్యులను షాక్ కు గురి చేసింది.తన చివరి రోజులను ముందే గుర్తించిన నిషా పాటిల్ ఆస్తి డాక్యుమెంట్లను 2018లోనే లీగల్ గా రాయించి, బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బుని సంజయ్ దత్ కి అందజేయాలని లెటర్లు రాసి పక్కాగా బదలాయింపు చేసింది. ఇదంతా ఇంటికి దస్తావేజులు వచ్చాక కానీ.. సంజు బాబాకు మేటర్ అర్థం కాలేదు. అసలు పరిచయమే లేని ఒక అపరిచితురాలు ఆస్తి రాసివ్వడం చూసి నివ్వెరపోయాడు. విషాదం ఏంటంటే నిషా పాటిల్ ఇప్పటిదాకా సంజయ్ దత్ ని ప్రత్యక్షంగా కలవలేదు. కానీ.. తన హీరో మీద ప్రేమతో కోట్ల రూపాయలు కానుకగా ఇచ్చింది. సంజయ్ దత్ వాటిని స్వీకరించలేదు. త్వరలోనే వాళ్ళ ఫ్యామిలీకే అవి తిరిగి చెందేలా తన లీగల్ టీమ్ ని పురమాయించారు. ఇంత వీరాభిమానిని కలుసుకోలేకపోవడం కలవపరిచిందని, కనీసం కుటుంబ సభ్యులనైనా కలిసి కొంత ఊరట చెందుతానని పేర్కొన్నారు.

# బాలయ్య మరింత ఆలస్యం..



ఈ సంక్రాంతికి రిలీజైన సినిమాల్లో నందమూరి బాలకృష్ణ నటించిన 'డాకు మహారాజ్' అద్భుతమైన కలెక్షన్స్ దూసుకుపోతూ.. బాలకృష్ణ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సంక్రాంతికి రిలీజైన అన్ని సినిమాల అనౌన్స్ మెంట్ అయిపోయింది. రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ఇప్పటికే అమెజాన్ ప్రైమ్ వీడియోలో రిలీజ్ కాగా వెంకటేష్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఓటీటీల కన్నా ముందే టీవీలో ప్రదర్శించనున్నట్లు జీ 5 ప్రకటించింది. అయితే బాలయ్య డాకు మహారాజ్ పై మాత్రం చాలా మందికి క్లారిటీ లేదు.జనవరి 12న సంక్రాంతి స్పెషల్‌గా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా వంటివారు కీలక పాత్రలు పోషించారు. భారీ అంచనాలతో థియేటర్లలో అడుగుపెట్టిన ఈ చిత్రానికి మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. బాలకృష్ణను దర్శకుడు బాబీ కొత్తగా చూపించారని, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా సినిమాని రూపొందించారని, ముఖ్యంగా విజువల్స్ అద్భుతంగా ఉన్నాయనేలా 'డాకు మహారాజ్' టాక్‌ని సొంతం చేసుకుంది. కలెక్షన్స్ కూడా బాలయ్య కెరీర్‌లో ఇప్పటి వరకు లేని విధంగా సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తున్నాయి.

# విజయ్ దేవరకొండ కోసం యానిమల్ హీరో..

విజయ్ దేవరకొండకోసం బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ రంగంలోకి దిగుతున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ హీరోగా 'వీడీ 12' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.జయ్ దేవరకొండ కోసం బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ రంగంలోకి దిగుతున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ హీరోగా 'వీడీ 12' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర బృందం ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను

ఈ నెల 12న రిలీజ్ కానున్నట్లు తెలిపింది.

%పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రానున్న విషయం తెలిసిందే. హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్




ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. 'యానిమల్' హీరో వాయిస్‌తో ఈ చిత్రం మరింత వైల్డ్‌గా మారనుందని.. ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని పేర్కొంది.

తమిళ టీజర్‌కు హీరో సూర్య వాయిస్ అందించనున్న విషయం తెలిసిందే!

ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# నటుడు పృథ్వీ రాజ్‌కు అస్వస్థత..



సీనియర్ నటుడు, కమెడియన్ పృథ్వీ రాజ్ ఆసుపత్రిలో చేరాడు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చేరుతున్న విజువల్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల ఆయన 'లైలా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దూమారం లేపిన విషయం తెలిసిందే. దీంతో గత రెండు రోజులుగా పృథ్వీ పేరు మార్మోగుతోంది. అయితే ఆయనకు బీపీ పెరగడంతోనే ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం.

ఆదివారం విశ్వక్ సేన్ లేటెస్ట్ ఫిల్మ్ 'లైలా' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో పృథ్వీ మాట్లాడుతూ.. ' నేను ఈ సినిమాలో మేకల సత్తి అనే క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా ప్రారంభమైనప్పుడు మొత్తం 175 మేకలు ఉండేవి ఆ తర్వాత 151 అయ్యాయి.. కానీ సినిమా పూర్తయ్యే సమయానికి 11 మేకలు అయ్యాయి. ఇది యాదృచ్ఛికమో లేక కాకతాళీయమో ఏమో తెలియదు' అంటూ వ్యాఖ్యానించాడు. దీంతో వైసీపీ శ్రేణులు బాయ్ కాట్ లైలా అని సోషల్ మీడియాలో ట్రెండ్ చేశారు. దీంతో చిత్ర నిర్మాత సాహూ గార్లపాటి, హీరో విశ్వక్ సేన్ అభిమానులకు క్షమాపణలు తెలిపారు. ఈ క్రమంలోనే పృథ్వీ రాజ్ అస్వస్థతకు గురికావడం.. ఇంతకు ఎం జరిగి ఉండొచ్చని అందరిలో ఆసక్తిని రేపుతోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861